




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 12 డిసెంబర్ 2025

పేజీలు 15




### కళ్యాణదుర్గం చైర్మన్‌గా

## టిడిపి అభ్యర్థి గౌతమి విజయం

**అధికారికంగా డిక్లరేషన్ ఇచ్చిన ఆర్డీవో వసంత్ బాబు**

**11మంది వైసీపీ కౌన్సిలర్లు హాజరు, ఇద్దరు గైర్హాజరు ?**

**ఎంపీ, ఎమ్మెల్యేతో కలసి 13మంది చేతులెత్తిన టిడిపి మద్దతుదారులు**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ గా టిడిపి అభ్యర్థి గౌతమి విజయం సాధించారు. డిసెంబర్ 4వ తేదీన కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలకు ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో, డిసెంబర్ 6న ఫారం టు లో వార్డు సభ్యులు ఎక్స్ అఫీషియల్ సభ్యులకు నోటీస్ అందించడం జరిగింది. పురపాలక చైర్పర్సన్ ఎన్నిక గురువారం మున్సిపల్ కౌన్సిలింగ్ హాల్లో ప్రత్యేక సమావేశం జరిగింది. చైర్ పర్సన్ ఎన్నిక సమావేశానికి 22 మంది కౌన్సిలర్లు, రెండు ఎక్స్ అఫీషియ సభ్యులు పాల్గొన్నారు. టిడిపి అభ్యర్థి గౌతమి 15 వార్డ్ మద్దతుగా 13 మంది చేతులెత్తి, మద్దతు పలికారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థి లక్ష్మణకు 14 వార్డ్ సభ్యునికి 11 మంది చేతులెత్తి మద్దతు పలకగా, ఇందులో టిడిపి అభ్యర్థి గౌతమి విజయం సాధించినట్లు ఆర్డిఓ, ఎన్నికల అధికారి వసంత బాబు విజేతను అధికారికంగా ప్రకటించారు. ఇందులో వైసిపి ఇద్దరు కౌన్సిలర్లు సమావేశానికి గై హాజరు కావడంతో, మున్సిపల్ చైర్మన్‌గా గౌతమికి ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎంపీఅంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎక్స్ ఆఫీసియ సభ్యులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వసంత బాబు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించామని, పేర్కొన్నారు. అదేవిధంగా చైర్మన్ ఎన్నిక సమయంలో పాత్రికేయులను కౌన్సిలింగ్ హాలుకు రానివ్వకుండా, మున్సిపల్ కార్యాలయం బయట ఉంచడం, పోలీసులపై అధికారులపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేశారు.




# బిజెపి సభ

# గ్రాండ్ సక్సెస్

- **పట్టు కేంద్రంలోవాజ్పేయి విగ్రహావిష్కరణ**
- **ముఖ్య అతిథులుగా హాజరైన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యేలు**
- **విద్యార్థిని విద్యార్థులకు 1098 సైకిళ్ళు పంపిణీ**
- **భారీ ఎత్తున హాజరైన ప్రజానీకం**
- **కూటమిలో మిన్నుముట్టిన ఐక్యత రాగం**
- **కూటమి శ్రేణుల్లో ఆనందోత్సవాలు**

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా పట్టు కేంద్రమైన ధర్మవరం పట్టణంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఆవష్కరణచేపట్టారు. ఈ సభ బిజెపి టిడిపి జనసేన ఐక్యంగా ముందుకు రావడంతో సభ గ్రాండ్ సక్సెస్ కావడం పట్ల కూటమి శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిస్తున్నాయి. ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర

04



ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ సారధ్యంలో వాజ్పాయి శత జయంతోత్సవాలను పురస్కరించుకొని 11వ తేదీ నుంచి ఐదో తేదీ వరకు సుపరిపాలన యాత్రలు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టారు. అందులో భాగంగా ఈ రథయాత్ర ధర్మవరం పట్టణముంచే ప్రారంభించడమే కాకుండా మొదటిసారిగా వాజ్పేయి విగ్రహాన్ని ధర్మవరంలోని కాలేజీ సర్కిల్ నందు గురువారం అటహాసంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఆవిష్కరింపజేశారు.

### ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి..

అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సన్నిహితులు వాజ్పేయి పుట్టిన గడ్డ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు సిద్దార రెడ్డి, ఎంఎస్ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి, తో పాటు పలువురు కూటమి నాయకులు హాజరయ్యారు.

### కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు

## పక్కా నివేదికలు రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి, మేజర్ న్యూస్: –** ఈ నెల 17, 18న రెండు రోజుల పాటు అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు అన్ని శాఖలు పక్కా నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ సంసిద్ధత, ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలలో అన్ని శాఖలు పక్కా నివేదికలు రూపొందించాలన్నారు. ఆయా శాఖల లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రత్యేకంగా శాఖలలో అమలవుతున్న ఉత్తమ ప్రాక్టీసెస్ పై 13 లోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 సూత్రాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారని వాటి సాధన దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలనీ, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సేవలపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలన్నారు.

# నూతన చైర్మన్‌తో కలిసి భారీ ఊరేగింపు

## ప్రజా వేదికలో చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే
## ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ దంపతులు



కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ : మున్సి పల్ చైర్మన్ టిడిపి కైవసం చేసుకుంది. నూతన చైర్మన్ తో కలిసి భారీ ర్యాలీలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజా వేదిక వరకు ఊరేగింపులో పాల్గొన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు నూతన చైర్మన్ కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అంబేద్కర్ సర్కిల్లో, బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూల మాలవేసి నివాళు లర్పించారు, మహాత్మా గాంధీ, వాల్మీకి కూడలిలో నివాళులర్పించి. పట్టణ పురవీధుల్లో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే సురేంద్రబాబు, కార్యకర్తల భుజాలపై ఎత్తుకొని ప్రధాన రహదారిలో కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజావేదికలో నూతన చైర్మన్ గౌతమి సోమశేఖర్, కౌన్సిలర్లకు ఎమ్మెల్యే ఘన సన్మానం చేశారు. అదేవిధంగా నూతన చైర్మన్ దంపతులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఘన సన్మానం చేశారు.

### రాయితీ వేరుశనగ

# విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న రబీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని తెదే పా నాయకులు ఎన్ రామ్మో హన్, తమ్మినేని సిసింద్రీ, సుదర్శన్, పాండు రంగ, పల్లా శివప్ప, కొండారెడ్డి తెలిపారు. రాకెట్ల రైతు సేవా కేంద్రంలో గురువారం ఎంపీఈఓ రామ్మూర్తి రబీ సీజన్ కు అవసరమైన వేరుశనగ విత్తనాన్ని రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీఈఓ మాట్లాడుతూ వేరుశనగ విత్తనం కావలసిన రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి, వేలిముద్రలు నమోదు చేయాలని తెలిపారు. అవసరమైన డబ్బులు చెల్లించి వేరుశనగ విత్తనాన్ని తీసుకోవాలని సూచించారు. కే 6 వేరుశనగ రకం క్వింటాల్ పూర్తి ధర రూ.9,200లు కాగా రాయితీ రూ 3680(రాయితీ) పోను రైతు వాటా రూ.5,520లు (60 శాతం) చెల్లించాలని తెలిపారు. అర ఎకరాకు ఒక బ్యాగు, (30 కేజీలు) ఎకరాకు రెండు బ్యాగులు, ఎకరా పైన ఉంటే మూడు బ్యాగుల రాయితీ విత్తనాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఎంపీఈవో రామ్మూర్తి తెలిపారు. రాకెట్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

### వందరోజుల ప్రణాళికను

# సద్వినియోగం చేసుకోవాలి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రవేశపెట్టిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు. మండలంలోని వెంకటాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ తిమ్మప్ప గురువారం సందర్శించారు. మార్చి 14వ తేదీ వరకు 100 రోజుల ప్రణాళిక అమలులో ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో పునః చరణ తరగతులకు హాజరుకావాలని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు సన్నద్ధమైతే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిరపలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

## జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి



విడపనకల్, మేజర్ న్యూస్ : ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే మిరప పంటలో తెగులు నివారణకు అవకాశం ఉంటుందని జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ దేవానంద్ తెలిపారు. గురువారం మండలంలోని పాల్తూరు, ఉండబండ గ్రామాల్లో మిరప పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మిరప పొలాల్లో చివరన అధికంగా నీరు నిలువ ఉండడం వలన వేరు కుళ్ళు సోకుతుందని గుర్తు చేశారు. రైతులు అవసరం మేరకు మాత్రమే నీటి తడులు అందిస్తే తెగులు నివారణకు అవకాశం ఉంటుందన్నారు. బిందు సేద్యం విధానాన్ని రైతులు పాటిస్తే తెగులు సోకకుండా అరికట్టవచ్చన్నారు. మిరప పంటను పరిశీలించిన ఉద్యాన అధికారులు పంటలో స్కెరోసియం కాలర్ రాట్ ఉన్నట్లు గుర్తించి, దాని నివారణకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. తెగులు సోకిన పొలంలో పశువుల ఎరువును ట్రైకోడెర్మాతో కలిపి వేసుకోవాలని, లేదా హెక్సా కొనజోల్ లేదా ప్రొపి కొనజోల్ మి. లీ / లీటరు నీటిలో మట్టిని బాగా తడపాలని తెలిపారు. తెగులు సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి పూర్తిగా వాటిని నాశనం చేస్తే మేలన్నారు. సిఫార్సు చేసిన మందులను మార్చి, మార్చి పిచికారి చేయాలని, పొలంలో పసుపు రంగోలి అట్టలను ఎకరానికి 8 నుంచి 10 చొప్పున పెట్టుకుంటే తెల్ల దోమ నివారణ సాధ్యమే అన్నారు. 5శాతం వేప గింజల కషాయాన్ని లేదా అజాదిరాక్టిన్ 10000 పిపిఎం లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేస్తే వైరస్ ని వ్యాప్తి చేసే రసం పీల్చే పురుగును అరికట్టవచ్చని అవగాహన కల్పించారు. తామర పురుగు నివారణకు బ్లాప్లనీలైడ్ 300గ్రా ఒక ఎకరానికి, లేదా ప్లక్సేమెటమైడ్ 10 ఈసీ ఎకరానికి 160 ఎం ఎల్ లేదా ప్రిప్రోనిల్ 80 శాతం డబ్ల్యూ జి ఎకరానికి 40 గ్రా లేదా పిప్రోనిల్ 5 శాతం ఎస్ సి ఎకరానికి 400ఎం ఎల్ పిచికారి చేయాలని సూచించారు. అవసరానికి మించి ఎరువులు వాడకుండా మిరపలో సస్యరచన చర్యలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎస్ రేకులకుంట శాస్త్రవేత్తలు రమణ, దినేష్, డివిజన్ ఉద్యాన అధికారిని యామిని, మిరప రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన

## విద్యార్థులకు అందించే భోజనం రుచికరంగా లేదు
## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థులకు రుచి లేని నాసిరిక భోజనం అందిస్తున్నారని, రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి మధ్యాహ్న భోజనం ఏజెన్సీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు, మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, రెండు అంగన్వాడి సెంటర్లను, చౌక ధాన్యపు డిపోలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నీళ్ల రసం, నీళ్లు పప్పు, ఉడకని అన్నం అందిస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి సెంటర్లలలో, నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులు, పిల్లల ఆరోగ్యం పోషకాహారం, మొదటి ప్రాధాన్యతనీ, మధ్యాహ్న భోజనం, చౌక ధాన్యపు డిపోలను, ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికైనా విద్యార్థులకు రుచికరమైన, మెనూ ప్రకారం భోజనాలు అందించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు అనిల్ కుమార్, డిప్యూటీ డీఈవో పి. మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, డిప్యూటీ తహసిల్దార్ మసూదన్ రావు, వెల్ఫేర్ అధికారి రామ్మోహన్ సివిల్ సప్లై అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి,

# స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనం పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు రూ.1,50,000ల వ్యయంతో పాఠశాల ఆవరణంలో రేకుల షెడ్డును దాతలు ఏజి ప్రమీలమ్మ అనంతపురం వారిని మరియు గూడూరు నరసింహులు, కుమారులు హరిక్రిష్ణ, శరత్ పూర్వ విద్యార్థులను కోనంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో "ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం" ఏర్పాటుచేసి గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పెద్దన్న ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం, కమిటీ చైర్మన్ వన్నూరు స్వామి, వైస్ చైర్మన్ బాలకృష్ణ, గ్రామ పెద్దలు గోవిందరాజులు, యుగంధర్, భాస్కర్, శరత్, ఎర్రిస్వామి, సురేష్, మారెప్ప, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : హంద్రీనీవా నుండి విడుదల అయినా సాగునీటి రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో చెంద్రాయి నికుంట రిజర్వాయర్ అనుసం దానమైన ఆయకట్టు భూములకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గురువారం గేట్లను తెరసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈఈ వెంకటరమణ అధ్యక్షతన సేవాగాడ్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రాయన కుంట రిజర్వాయర్ క్రింద సుమారు 7000 ఎకరాలు ఆయకట్టు భూముల్లో 800మంది రైతులు పంటలను సాగు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అంతేకాకుండా చంద్రాయనగుంట రిజర్వాయర్ తో బ్రాహ్మణపల్లి పుల్లేటి ఎర్రగుడి ఐవారిపల్లి సంబంధించి మూడు చెరువులకు సాగునీటిని అందించడమే కాకుండా సుమారు 1000ఎకరాలకు నీరు అందేలా హంద్రీనీవా నీటిని విడుదల చేసినట్లు ఆయన వివరించారు. రైతులు వేసిన పంటలు ఎండిపోకుండా నీటిని వృధా చేయకుండా పంటలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ అధికారులు మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీన, రమేష్, రాజా, యుగంధర్, మండల కన్వీనర్ లక్ష్మీ రంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బద్రివలి, తిమ్మప్ప, మద్దిలేటి రామకృష్ణ, నారాయణస్వామి, ఆయకట్టు సర్పంచ్ అప్పా రామకృష్ణ, సభ్యులు, మాజీ సర్పంచ్ మల్లికార్జునతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్ల
# తొలగింపు పై ఆందోళన
### ఘర్షణకు దారి తీసిన వైనం

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 11:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవహారం రోజురోజుకు శృతిమించి పోతోంది. శానిటేషన్ వర్కర్లు సూపర్వైజర్ లను తొలగించేందుకు నూతన శానిటేషన్ కాంట్రాక్టర్ వ్యవహారం అత్యంత దయనీయంగా మారింది. దీంతో కమ్యూనిస్టు పార్టీ నేతలు కుల సంఘాల నేతలు గురువారం పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకుని కార్మికులకు అనుకూలంగా పెద్ద ఎత్తున నిరసనను వ్యక్తం చేశారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేపట్టాల్సిన అంశాల గురించి వారితో చర్చించిన వారు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఘర్షణకు దారి తీసింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని శానిటేషన్ వ్యవహారం లో గత 15 సంవత్సరాలుగా ఆసుపత్రి ప్రాంగణంలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లను తొలగించడం అత్యంత బాధాకరమని అటు కమ్యూనిస్టు పార్టీ నేతలు ఇటు కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. కార్మికుల కొట్ట కొడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సంబంధిత అధికారులతో కూడా వారు ప్రత్యేకంగా మాట్లాడారు. కార్మికులకు ఇబ్బంది కలిగితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ఉత్కంఠకు తెర...
### రామగిరి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాయి లీల..



**రామగిరి మేజర్ న్యూస్:** ఎట్టకేలకు రామగిరి ఎంపీపీ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. నూతన ఎంపీపీగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన ఎంపీటీసీ కప్పల సాయి లీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో మొత్తం తొమ్మిది మంది ఎంపీటీసీలుగాను నలుగురు హాజరయ్యారు. మిగిలిన వారు గైర్ హాజరు కావడంతో ఎంపీపీగా సాయిలీలను నియమిస్తూ ఎన్నికల అధికారి సంజీవయ్య పత్రాలు అందజేశారు. ఇప్పటికే ఈ ఎన్నిక మూడుసార్లు వాయిదా పడడం జరిగింది. ఎట్టకేలకు గురువారం రామగిరి ఎంపీపీ ను టిడిపి దక్కించుకోవడంతో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ ఎన్నికలలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా రామగిరి సీఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి చాకచక్యంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడం జరిగింది.

# స్క్రబ్ టైఫస్ వ్యాధులు తొలి వారమే కీలకం

### జాగ్రత్తలు పాటించి వ్యాధిని నయం చేసుకోవచ్చు
### డాక్టర్ యాసర్ అరాఫత్



**అనంతపురం, మేజర్ న్యూస్, :** ప్రస్తుతం జిల్లాలో మూడు ఆక్టివ్ స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయి ఉన్నాయని, వీటిలో 54 సంవత్సరాల మహిళ పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఈ నేపథ్యంలో ఆమెకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో ఆమెకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆమెకు ప్రత్యేక వైద్య బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించి వైద్యాన్ని అందిస్తున్నారు. వ్యాధి సోకిన అనంతరం శరీరంలోని ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలతోపాటు మెదడుపై దీని ప్రభావం అధిక శాతం ఉంటుందని దీంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించి మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా వ్యాధి నుంచి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని వైద్యులు డాక్టర్ యాసర్ అరాఫత్ తెలిపారు. ఈ వ్యాధి సోకిన వెంటనే తగిన జాగ్రత్తలతో పాటు వేగవంతంగా వైద్య సేవలను పొందడం ద్వారా ఎలాంటి ప్రాణా నష్టం జరగదని తెలిపారు. దీనికి సంబంధించి డాక్సి సైక్లిన్ అనే ఇంజక్షన్ అందించడం తోపాటు యాంటీబయోటిక్ ను వాడడం ద్వారా మెరుగైన ఫలితం లభిస్తుందని తెలిపారు. వ్యాధి అంటూ రోగం కాకపోవడంతో ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. మిగతా రెండు కేసులు నిలకడగా ఉన్నాయని వాటికి సంబంధించి కూడా నిత్య పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన వారంలోపు పూర్తిస్థాయిలో వైద్యం అందించడం ద్వారా రెండవ వారం లోపే పూర్తిగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెండవ వారం లోకి ప్రవేశించిన అనంతరం ప్రాణానికి ముప్పు ఉంటుందని తెలిపారు. దీంతో రెండవ వారం లో వెళ్లే ముందే వ్యాధిని గుర్తించడం ద్వారా వైద్య సేవలను పొందడం ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా తగిన జాగ్రత్తలను పాటించడం ద్వారా వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. సాధారణంగా వచ్చే జ్వరం వంటి లక్షణాలు ఉండడం ద్వారా నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు తగిన జాగ్రత్తలను పాటించడం ద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చని సూచించారు.

# దళితుల ఇళ్ల పట్టాలను అడ్డుకుంటున్న అగ్రవర్ణాల తొత్తులు

- న్యాయం చేయాలని అధికారులను కోరుతున్న మరూరు గ్రామ దళితులు
- అసత్య ఆరోపణలను ఖండించిన దళిత సంఘం నాయకులు



**రాప్తాడు మేజర్ న్యూస్ :-** పేదలైన దళితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కొంతమంది దళిత సంఘాల నాయకులు అగ్రవర్ణాలకు గ్రామంలో తొత్తులుగా ఉండి అడ్డుకుంటున్నారని మరూరు గ్రామ దళితవాడ మహిళలు , ప్రజలు వాపోయారు . ఈ సందర్భంగా మండల ఎస్సీ సెల్ నాయకులు నరేష్ మాట్లాడుతూ మరోరు గ్రామ పొలం సర్వేనెంబర్ 1058 లో పోరంబోకు స్థలం ఉన్నదని ఈ భూమి గ్రామ వైకాపా నాయకుడి పొలం పక్కనే ఉండడం వల్ల దానిని ఆక్రమించుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈ క్రమంలో దళిత వాడలో ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇప్పించేందుకు అధికారులను ప్రజా ప్రతినిధులు కోరామని వారు అనుమతితోనే పోరంబోకు స్థలాన్ని జెసిబి లతో శుభ్రం చేపిస్తున్నామని దీనిని జీర్ణించుకోలేని వైకాపా నాయకుడు దళితుల మధ్యన చిచ్చు పెట్టాలని ఒక దళిత సంఘం నాయకుడికి డబ్బు ఆశ చూపి దళితుల అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని దళిత సంఘం నాయకుడు అసత్య ఆరోపణలు చేస్తూ అధికారులు ఇబ్బంది పెడుతున్నాడని అన్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని దళితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు .

**గత ప్రభుత్వంలో మాకు ఎలాంటి ఇంటి పట్టాల మంజూరు చేయలేదని ఈ ప్రభుత్వంలో ఉన్న ఇంటి పట్టాలు ఇచ్చి ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని కోరుతున్నా. - లక్ష్మీదేవి**



**మాకు ప్రభుత్వ ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసింది ఇంటి నిర్మాణానికి స్థలము లేక ఇబ్బందులు పడుతున్నాము ఇంటి పట్టాలకు గ్రామ వైయస్సార్ నాయకులు అడ్డుపడకుండా న్యాయం చేయాలని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము.**

**- నారమ్మ గ్రామస్థురాలు**



# అభివృద్ధికి కౌన్సిలర్లు పట్టం కట్టారు
### - ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధిని చూసి కౌన్సిలర్లు టిడిపి అభ్యర్థి గౌతమికి మద్దతు పలకారని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధిని చూసి కౌన్సిలర్లు ఆకర్షితులయ్యారని, ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో 11 సీట్లకు పరిమితమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఈరోజు జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు కూడా 11 మందితోనే సరిపెట్టుకుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎద్దేవా చేశారు. రాబోయే గత పది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుందని, రాష్ట్రం అభివృద్ధి చేయడానికి, కేంద్ర ప్రధాని సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని వాల్మీకి చైర్మన్ పదవి తెలుగుదేశం ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. టిడిపి అభ్యర్థిని బలపరిచిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరింత వేగంగా కళ్యాణదుర్గం పట్టణం అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకొని భారీ ర్యాలీ నిర్వహించారు.

## ఏపీ ట్రాన్స్ కో లో..
# భలే మంచి చౌక బేరము..2

▸▸ మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిత్యం వహిస్తున్న ఉరవకొండ సమీపంలోని రావులపాడు ఏపీ ట్రాన్స్కో సబ్ స్టేషన్ లో జరుగుతున్న ఉద్యోగ దందా కోట్లకు పడగలెత్తేలా చేస్తోంది. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు డిప్లమో అర్హతతో ఉన్న నాలుగు పోస్టులకు ఒక్కో పోస్టుకు రూ. 10 లక్షలు, పదవ తరగతి విద్యార్హతతో ఎలక్ట్రిషన్ నాలుగు పోస్టుల కు గాను ఒక్కో పోస్టుకు 10 లక్షలు, పదో తరగతి విద్యార్హతతో మూడు పోస్టులకు ఒక్కో పోస్టు గాను ఎనిమిది లక్షలు చొప్పున బేరం తెగొట్టి.. విక్రయించినట్లు తెలిసింది. అర్హులకు అన్యాయం చేసి.. అనర్హులకు అందలం ఎక్కించేలా ఇలా ఉద్యోగాలను అమ్మడం పట్ల సొంత శాఖలోని కొందరు ఉద్యోగులే పెదవిరుస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి.. ఈ విధంగా కొలువుల భేరంలో కోట్లు కొల్లగొడుతున్న ఇంటిదొంగల భరతం పడతారని ఆశిద్దాం..

# ప్రభుత్వ శాఖలు సమర్థవంతంగా పనిచేయాలి
### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడాలంటే అన్ని శాఖలు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పట్టు పరిశ్రమ, డ్వామా, డిఆర్డిఏ, అటవీ, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారులతో సమీక్ష నిర్వహించి ఆయా శాఖలలో అమలవుతున్న పథకాలు, లక్ష్యాలు, వాటి అమలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, ఇంకనూ సాధించవలసిన ప్రగతికి తీసుకున్న చర్యలు, చేపట్టాల్సిన కార్యాచరణలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి శాఖ తమ పరిధిలో అమలుచేస్తున్న పథకాల లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, మిగిలిన లక్ష్యాలను సమయానికి చేరుకునేలా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు నేరుగా చేరే పథకాల విషయంలో ఏ శాఖలోనైనా ఆలస్యం, నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. శాఖాధికారులు గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా వ్యవసాయ విభాగం మార్గదర్శకాలు అందించాలనీ, స్వయం ఉపాధి, ప్రకృతి వ్యవసాయం, పట్టు పరిశ్రమలలో ఆధారపడే కుటుంబాలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి శాఖ నెలవారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పెంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.



## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి
# స్వాగతం పలికిన సునీత, శ్రీరామ్

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కోసం ధర్మవరంకి వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కలిశారు. వాజ్ పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం మోహన్ యాదవ్ ధర్మవరం వచ్చారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్ ని.. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో పాటు పలువురు కూటమి నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ వాజ్ పేయి దేశం గర్వించదగ్గ నాయకుడన్నారు. అలాంటి మహానీయుని విగ్రహాన్ని ధర్మవరంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.



## మండలాభివృద్ధికి
# నిబద్ధతతో పని చేయండి

**ఎంపీపీ ఎన్నిక తర్వాత ఎమ్మెల్యే సునీతను కలిసిన సాయిలీల, ఎంపీటీసీలు**
**నూతన ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత**

**రామగిరి మేజర్ న్యూస్:** మండలాభివృద్ధికి నిబద్ధతతో పని చేయాలని నూతన ఎంపీపీ సాయిలీల, ఇతర ఎంపీటీసీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. గురువారం రామగిరి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించగా.. సభ్యులు కుంటిమద్ది ఎంపీటీసీ సాయిలీలను ఎంపీపీగా ఎన్నుకున్నారు. అధికారిక ప్రకటన తర్వాత నూతన ఎంపీపీ సాయిలీలతో పాటు ఇతర సభ్యులు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఎంపీపీతో పాటు ఎంపీటీసీలకు శాలువాలు వేసి ఎమ్మెల్యే సునీత సత్కరించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సునీతకు కూడా సభ్యులు పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇన్ని రోజులు ఎంపీపీ లేక కొన్ని అభివృద్ధి పనులకు అడ్డంకిగా మారిందన్నారు. ఇప్పుడు ఉన్నది తక్కువ సమయం అయినప్పటికీ ప్రజలకు దగ్గరగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. మీకు నావైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## ప్రభుత్వ విద్యారంగ
# బలోపేతం కోసం పోరాటాలు..



**అఖిల భారత విద్యార్థి బ్లాక్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక..**
**ఏ.ఐ.ఎస్.బి జాతీయ కన్వీనర్ జాలా జయవర్ధన్**
**రాష్ట్ర అధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్,**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాపిరెడ్డిపల్లి పృథ్వి..**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాబోవు రోజుల్లో మరిన్ని పోరాటాలు నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జాతీయ కన్వీనర్ జాలా జయవర్ధన్, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుందర రామ రాజు పిలుపునిచ్చారు. అనంతపురం యాదవ్ భవన్ లో జరిగిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర మహాసభ ప్రతినిధుల సభలో వారు మాట్లాడారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యారంగానికి రెడ్ కార్పెట్ పరుస్తోందన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ నిర్ణయాలను తీసుకుంటున్నారన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చలగాటమడుతుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేస్తూ మెడికల్ విద్య అందని ద్రాక్ష లా చేస్తున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలకు నిలయంగా మారాయని వారు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో కాళిగా



ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, చదువుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) శ్రీకారం చుడుతుందని వారు తెలిపారు. అనంతరం ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులుగా సగిలి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లె పృథ్వీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



**రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనంతవాసి పాపిరెడ్డిపల్లి పృథ్వి ఎన్నిక పట్ల హర్షం..**

విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ.. పోలీస్ లాఠీలకు జడవకుండా.. కేసులకు బెరవకుండా ఎన్నో ఉద్యమాలను విజయవంతంగా నిర్మించిన పాపిరెడ్డి పల్లి పృథ్వి ఏ ఐ ఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అందించిన సేవలు విధితమే. పృథ్వి పోరాట పటిమను.. విద్యార్థి సమస్యల పట్ల అవగాహన.. ఉద్యమాల పట్ల అకుంఠిత చిత్తశుద్ధిని గుర్తించిన ఏ ఐ ఎస్ బి జాతీయ కమిటీ పృథ్విని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా పృథ్వి కి పలువురు అభినందనలు.. శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిసనైజేషన్ ద్వారా నిబంధనలు ఉల్లంఘించిన భవనాల
# క్రమబద్ధీకరణకు అవకాశం..

**అనధికారిక నిర్మాణాలపై తొలగింపు చర్యలు కొనసాగుతాయి...**
**నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి**











**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జి.ఓ. యం.యస్ నెం. 225 యం.ఎ. 2026 నవంబర్ 12న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బిల్డింగ్ ఫీసనైజేషన్ స్కీము ద్వారా తేది 2026 ఆగస్టు 31 వరకు కట్టబడిన నిర్మాణాలకు అనుమతులు పొంది, నిబంధనలను అతిక్రమించి కట్టబడిన, అనధికారికంగా నిర్మిమింపబడిన కట్టడాలను, భవనములను క్రమబద్ధీకరించడానికి అవకాశం కల్పించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. కాగా సదరు నిర్మాణ యజమానులు 2026 మార్చి 11 లోగా యల్.టి.పిల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేస్తూ.. అలా క్రమబద్ధీకరించని నిర్మాణాలపై డిటిసిపి యం.ఏ.యు.డి వారు జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం చర్యలు చేపడతామన్నారు. అనధికారికంగా చేపడుతున్న నిర్మాణాలపై శాఖాపరంగా కూల్చివేత తొలగింపులు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. అందులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనలో సర్వేనెం. 344/2బి, నాయక్ నగర్ సర్వేనెం. 124, ఆర్.కె. నగర్ లో భారీ అనధికారిక నిర్మాణం గుర్తించి జేసిబి ద్వారా తొలగించారు. అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలో నిబంధనలకు విరుద్ధముగా కట్టిన కట్టడాలపై తొలగింపు చర్యలు కొనసాగుతాయని కమిషనర్ బాలస్వామి స్పష్టం చేశారు.



▸▸ మొదటి పేజీ తరువాయి

### భారీఎత్తున హాజరైన అభిమానులు కార్యకర్తలు ప్రజలు..

మంత్రి సత్య కుమార్ యాదవ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా అందించి అద్భుత పాలనకు కారకుడైన వాజ్పేయి విగ్రహాన్ని ధర్మవరంలో ఏర్పాటు చేయటంతో ఈ విగ్రహాన్ని తిలకించడానికి భారీ ఎత్తున అభిమానులు బిజెపి నాయకులు

# బిజెపి సభ గ్రాండ్ సక్సెస్

కార్యకర్తలు కూటమినాయకులు వేలాదిమంది తరలి రావడంతో పట్టు కేంద్రం అభిమానులతో పులకించిపోయింది. విగ్రహావిష్కరణకు చేరుకున్న ప్రజలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా అటు పోలీసు యంత్రాంగం ఇది బిజెపి నాయకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్, కుమార్తె సంస్కృతి స్వచ్ఛంద సంస్థ పేరుతో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు1098 సైకిళ్ళు ను హై స్కూల్ మైదానం నందు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి యోజన పథకం కింద గృహ నిర్మాణాల పత్రాలను అందజేశారు. అంతకుమునుపు నృత్య కళాకారుడు బాబు బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూచిపూడి భరతనాట్యం పలువురినీ ఆకట్టుకుంది.

### కూటమి శ్రేణుల్లో విరిసిన ఆనంద హేల....

అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా గురువారం ధర్మవరం



పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహావిష్కరణలో కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం, జనసేన నాయకులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించడంతోపాటు అధినాయకులు సైతం ఐక్యతలో ముందు ఉండడం పట్ల ఆయా పార్టీల శ్రేణుల్లో ఉత్సాహం మిన్నంటింది. దీంతో కూటమి నాయకుల్లో భవిష్యత్తులో ఈ స్నేహం ఇలాగే కొనసాగి వైసీపీ కి సమాధి కట్టాలని పలువురు పేర్కొనడం విశేషం. ఇందులో బాగంగా హరీష్ బాబు, వంశీకృష్ణ, రమేష్ నాయుడు, తదితరులు స్థానిక మాజీ ఎమ్మెల్యే, కేతిరెడ్డి అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పై ప్రస్తావించగా సభికుల నుంచి చప్పట్లతో మారు మోగాయి.



## సునీతమ్మకు మద్దతుగా సంతకాలు సేకరణ, కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహిస్తాం

- సునీతమ్మ పోరాటానికి మనస్పూర్తిగా అభినందనలు తెలుపుతున్నాం
- కోటి సంతకాల సేకరణ ఓ పోర్జరీ
- రాజకీయాల కోసమే సంతకాలు సేకరణ
- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కదికంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. మానవతా విలువలు కలిగిన ప్రతి వ్యక్తి సునీతమ్మ పోరాటానికి అండగా నిలుస్తారన్నారు. బాబాయి హత్య కేసులో జగన్మోహన్ మానవమృగం కంటే హీనంగా ప్రవర్తించారని విమర్శించారు. వైఎస్ వివేకా హత్య కేసులో నిజమైన ముద్దాయిలను తేల్చేక్రమంలో దాదాపు అందరి శాసన సభ్యులకు సునీతమ్మ లేఖలు రాయడం జరిగిందన్నారు.

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకు పాల్పడిన వారికి శిక్ష పడాలని ఒంటరి పోరాటం చేస్తున్న వైఎస్ సునీతమ్మను మనస్పూర్తిగా అభినందిస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.

కదిరి, మేజర్‌న్యూస్

# వైఎస్ సునీతమ్మ ఒంటరి పోరాటానికి అండగా నిలుస్తాం..!

బుధవారం రోజు కోర్టులో కేసు విచారణను మరో నెల రోజులు పొడిగించే క్రమంలో ఆర్డర్‌ప్రాసెస్ అయ్యే వరకు అక్కడే ఉన్నారని, సత్యం కోసం, న్యాయం కోసం మానవతా విలువలను కాపాడే ప్రయత్నంలో, ముద్దాయిలు తప్పించుకోకుండా వివేకా కూతురు సునీతమ్మ చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఎమ్మెల్యేగా, టిడిపి పార్టీ నియోజకవర్గ నాయకుడిగా వచ్చే రోజులలో కదిరి నియోజకవర్గ ప్రజల తరపున సంఘీభావం తెలుపుతామన్నారు. జగన్మోహన్‌రెడ్డి రాజకీయాల కోసం కోటి సంతకాలు చేస్తున్నారని, కోటి సంతకాల సేకరణ ఓ పోర్జరీ అంటూ ఎమ్మెల్యే విమర్శించారు. వచ్చే రోజులలో సునీతమ్మకు మద్దతుగా సంతకాల సేకరణతో పాటు, కొవ్వొత్తుల ర్యాలీలు సైతం చేస్తామని తెలిపారు. కదిరిలో గొడ్డలిని కొనుగోలు చేసి, కదిరి బ్రాండ్‌ను జగన్మోహన్‌రెడ్డి చెడగొట్టారని విమర్శించారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే మీ చెల్లెలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు సీబీఐ విచారణ అవసరం లేదని, ప్రతిపక్షంలో ఉంటే మాత్రం సీబీఐ విచారణ అంటాడని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో తాను తనపై కేసులు విచారణ వేగవంతం చేయాలని కోర్టును కోరానని, జగన్మోహన్‌రెడ్డి కూడా తన కేసులను విచారణ చేయాలని అడిగే దమ్ము, ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ఈడీ కేసులలో 42వేల కోట్లు ఆస్తులను అటాచ్ చేసిందని, జగన్మోహన్‌రెడ్డి నుంచి వార్డు మెంబర్ వరకు ఆ పార్టీ వారంతా దందాలు చేసే వారిని విమర్శించారు. నియోజకవర్గంలోని ఓ నాయకుడికి సంబందించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ సోదాలు చేస్తోందని, కానీ వారు నా గురించి మాట్లాడతారని, వారు చేపట్టిన సంతకాలు సేకరణనే పోర్జరీ అంటూ ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. టిడిపి నాయకులే కాదు.. మానవతా విలువలు తెలిసిన వారంతా సునీతమ్మకు అండగా నిలుస్తున్నారని, న్యాయమే గెలుస్తుందని తెలిపారు. వచ్చే రోజులలో సునీతమ్మకు మద్దతుగా సంతకాలు సేకరణ చేపడుతామని, సునీతమ్మకు న్యాయం జరిగేలా చూడాలని జగన్మోహన్‌రెడ్డికి సంతకాల ప్రతులను కొరియర్ ద్వారా పంపుతామని తెలిపారు.

## సత్యసాయి జిల్లాలో రహదారి అభివృద్ధికి రూ.107.94 కోట్లు మంజూరు

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపినమంత్రి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లాలో రహదారుల మరమ్మత్తులు బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు కేటాయించింది. జిల్లాలోని , గ్రామీణ రహదారుల అభివృద్ధి, మరమ్మత్తులు, విస్తరణ పనులకు మొత్తం జిల్లాకు రూ.107.94 కోట్లు మంజూరు చేయడం రాష్ట్ర అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం కు ఉన్న దృఢ సంకల్పం అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షే మ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన రోడ్లను, రవాణా సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిధులతో గ్రామీణ రహదారుల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం, మరమ్మతులు పునర్నిర్మాణం, గ్రామీణ లింక్ రోడ్ల మెరుగుదలకు సంబంధించిన పనులు త్వరితగతిన ప్రారంభమవుతాయి" అని తెలిపారు. ఈ నిధుల కేటాయింపుకు ప్రత్యేకంగా కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలను మంత్రి సవితమ్మ తెలిపారు. అభివృద్ధి పనులు ప్రజ లకు స్పష్టంగా కనిపిం చేలా పారదర్శకతతో చేపడతామని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి మండలం అభివృద్ధి చెందే వరకు కృషి చేస్తామని రహదారి సదుపాయాల మెరుగుదల ద్వారా జిల్లా నియోజకవర్గ ఆర్థిక, సామాజిక పురోగతికి మరింత ఊతం లభిస్తుంది" అని మంత్రి సవితమ్మ తెలిపారు.

## మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సాదిక్ బాష నియామకం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సాదిక్ భాషను నియమిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాష నియమించడం జరిగింది. దీంతో సాధిక్ భాష మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులతో పాటు, మంత్రి సత్య కుమార్ యాదవ్, మధుకర్ జి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గుడిసె దేవానంద్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తన నియామకంలో సహకరించిన బిజెపి సీనియర్ నాయకులు తలుపుల గంగాధర్, రోద్దం ఉత్తమ రెడ్డి, చంద్రమౌళి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు.

## స్ప్రేయర్ల పంపిణీ కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల చైతన్య ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో హిపరు అంతర్జాతీయ సంస్థ నవజీవన్ సంస్థల సహకారం తో ఉద్యానశాఖ ద్వారా మండలంలోని ముగ్గురు రైతులకు 70 శాతం సబ్సిడీతో స్ప్రేయర్లు ఉద్యాన శాఖ అధికారి లావణ్య పంపిణీ చేయడం చేశారు. అదేవిధంగా షెడ్ నెట్లు కూరగా యలు సాగుచేసిన రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ఉన్న పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో చైతన్య ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షుడు లోకేశ్వర్ రెడ్డి పాలకవర్గ సభ్యుడు చంద్రశేఖర్ నాయుడు రైతులు మోహన్,రాజు నవజీవన్ సంస్థ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ఉదయ శేఖర్ పాల్గొన్నారు.

## యోగివేమన రిజర్వాయర్ నుండి నీటి విడుదల



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గురువారం సాయంకాలం మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండా సమీపానగల యోగవేమన రిజర్వాయర్ నుండి రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేసినట్లు ఏఈ కృష్ణకుమార్ తెలిపారు. యోగి వేమన రిజర్వాయర్ లోకి నిరంతరం వరద నీరు ప్రవాహం కొన సాగుడంతో రిజర్వాయర్లో పూర్తిస్థాయికి నీరు చేరడం జరిగిందని, ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రెండు గేట్ల ద్వారా 1000 క్యూ సెక్కుల నీటిని క్రిందికి వదలడం జరిగిందన్నారు. దిగువ ప్రాంతాలలోని ప్రజలు, వాహనదారులు, రైతులు తమ వ్యవ సాయ పనిముట్లు, పశువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని దొరికిల్లు, ఇందు కూరు, నక్కలపల్లి, నాగలగుబ్బల, అడవి బ్రాహ్మణపల్లి, అడవి బ్రాహ్మణపల్లితాండా, దొరిగల్లు బీసీకాలనీ, మర్తాడు, తదితర గ్రామాలలో ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. గురువారం రాత్రి 7 గంటల నుండి శుక్రవారం ఉదయం ఐదు గంటల వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఆ సమయం లో వాహనదారులు, పొలాలలోకి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## 15 నుంచి సాదా బైనమా చట్టంపై అవగాహన కార్యక్రమాలు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** సోమవారం నుండి సాదా బైనమా చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు, 15 నుండి పది రోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు, 15 సిరివరం, 16 మానేపల్లి, 17 కోడిహళ్లి, 18 కొండూరు, 19 కంచి సముద్రం, 20 లేపాక్షి, 22 చోళ సముద్రం, 23 కల్లూరు, 24 పులమతి,27 మైదుగోళం గ్రామాల్లోని గ్రామ సచివాలయం, లేదా రచ్చబండ వద్ద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమాన్ని రైతులు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు

## మునగ సాగు పై అవగాహన కల్పించిన ఉపాధి హామీ ఏపీవో : జగదీష్



**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండలం లో ఎఫ్ పి ఓ కార్యాలయం లో ఈ సమావేశానికి అధ్యక్షురాలు రాములమ్మ మండల ఏపీవో జగదీష్ మాట్లాడుతూ మునగ సాగు పై ఉపాధి హామీల ప్లాంటేషన్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ గురించి మార్కెటింగ్ మరియు రైతులకు పంట సాగు అవగాహన తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే మెలకువలను రైతులకు వివరించారు, ఈ కార్యక్రమానికి ఏపీఓ తిప్పన్న, ఎఫ్‌పిఓ సీసీ దేవరాజు, సీసీ రామాంజనేయులు, సిఎంఎస్ నరసింహ, ఏపీఎంఎస్ గోపాల్ రాజు, అనిల్, యాంకర్ పవిత్ర, సీఆర్‌పీలు రంజిత, రత్నమ్మ, బీవోడి కోశాధికారి దేవరాజమ్మ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో ఇళ్ల నుండి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలోని పరిశుభ్రతను పెంపొందించేందుకు ఇంటి నుంచి చెత్త సేకరించే ఎలక్ట్రిక్ ఆటోలు ఒకటిని త్యాగరాజ్ నగర్ కు మంజూరు చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డీ.ఈ. రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్ గ, క్లస్టర్ ఇంచార్జ్ అమర్ , 4వ వార్డ్ ఇంచార్జి ఎన్.టి. అశోక్, యూనిట్ ఇంచార్జి రమణ, 3వ వార్డ్ నాయకులు బాబు రెడ్డి, బాషా, అబూ బాకర్, మళ్ళీ బూత్ ఇంచార్జీలు బుడప్ప సామీ, ఉల్లా, విజ్జి, బాబు, శ్రీధర్, రమేష్, లీలమ్మ, ఖలీం, బి.ఎన్. మూర్తి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ నేడు నగరంలోని గుత్తి రోడ్డులో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కూటమి నేతలు , బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రానున్నారు.

## మెను మార్చే అధికారం మీకు లేదు

**- పిల్లల ఆరోగ్యం దృష్ట్యా మెను డిజైన్ చేశాం**

**-రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలాదేవి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారమే పిల్లలకు భోజనం వడ్డించాలని, కూరల విషయంలో మీ ఇష్టానుసారం కూరగాయలు మార్చరాదని పిల్లల ఆరోగ్యం దృష్ట్యా మెను ను డిజైన్ చేశామని రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలాదేవి గుమ్మగట్ట మహాత్మాజ్యోతిబా పులే బాలికల సంక్షేమ వసతి గృహ అధికారులను హెచ్చరించారు. జిల్లాలోని రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం తొలిరోజు ఆమె రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ హై స్కూల్ లోని కోడిగుడ్లు, వేరుశనగ చిక్కీలను పరిశీలించారు. అనంతరం గుమ్మగట్ట మండల కేంద్రంలో ఉన్న మహాత్మాజ్యోతిబా పులే బాలికల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. మెను ప్రకారం ఇవ్వాల్సిన కూరలు కాకుండా క్యాబేజీ వాడడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మెను ప్రకారమే భోజనం, కూరలు చేయాలని సూచించారు. అనంతరం కూరగాయలు నిల్వ ఉంచిన పద్ధతిని చూసి ఆమె మెచ్చుకున్నారు. సాంబార్ రుచి చూసి బాగా చేశారని వంట మనుషులకు కితాబిచ్చారు. పోషకాలతో నిండిన ఫ్లోర్టిఫైడ్ బియ్యం ప్రభుత్వం ఇస్తోందని, గంజి వంచకూడదని సూచించారు. సంక్షేమ వసతి గృహ పరిసరాలను ఆమె నిశితంగా పరిశీలించి, భద్రతపై ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బిందురెడ్డిని అడిగి ఆరా తీశారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, వైద్యపరీక్షల కోసం వచ్చే గర్భవతుల పేర్లు ప్రత్యేకంగా నమోదు చేసిన రికార్డు ఇవ్వాలని ఆహార కమీషన్ సభ్యురాలు కోరగా ఇందులోనే రికార్డు చేస్తామని ఏఎన్ఎం చెప్పడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే రాయదుర్గం పట్టణంలోని మండల స్టాక్ పాయింట్ కు చేరుకుని బియ్యం, కందిపప్పు, నూనె, చెక్కెర పాకెట్లను, తయారీ తేదీని పరిశీలించారు. ఆ తరువాత ఎస్సీ బాలుర హాస్టల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలి రోజు జిల్లాలోని రెండు చౌకధాన్యపు డిపోలను తనిఖీ చేయగా ఒక దాంట్లో 1600 కిలోల బియ్యం తక్కువ వచ్చాయని, మరొక్క స్టోర్ లో తనిఖీ చేయగా 150 కిలోల బియ్యం ఎక్కువగా ఉండడంతో 6ఏ కేసులు నమోదు చేయించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశులు, డీఎం రమేష్ రెడ్డి, డిప్యూటీ డీఈఓ మల్లారెడ్డి, ఎస్ఎస్ఏ జీసీడీఓ కవిత, అంబేద్కర్ గురుకుల పాఠశాలల డీసీఓ జయలక్ష్మి, ఐసీడీఎస్ ఇంచార్జి పీడీ లలిత, సీడీపీఓ పద్మావతి, సూపర్ వైజర్ నాగరత్నమ్మ , రాయదుర్గం గుమ్మగట్ట తహసీల్దార్లు నాగరాజు, రజాక్ వలి, ఎంఈఓలు అహమ్మద్ ఇర్షాద్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం పాత్రికేయుల దాతృత్వం



పరిగి మేజర్ న్యూస్ :పరిగి మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన బి.గోపాల్ కు ఇద్దరు కుమార్తెలు...తల్లితండ్రులను ఇద్దర్నీ కోల్పోయి అనాధలైన ఆ ఇద్దరు ఆడపిల్లలకు ఒక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో.హిందూపురం ప్రెస్ క్లబ్ విలేకరులు తమ వంతు సహాయం అందించాలనే సదుద్దేశంతో 46 మంది పాత్రికేయులురూ.61,000 వేలు నగదు ఆడబిడ్డల ఉన్నత చదువు కోసం అందించడం జరిగింది.ఇందులో పెద్దమ్మాయి బైపీసీ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించింది.చదువులో రాణిస్తున్న ఆ అమ్మాయిలకు పాత్రికేయులు భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో పిల్లల ఉన్నత చదువుకు ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజి ప్రధానకార్యదర్శి ప్రశాంత్ రమేష్ సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

### సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని భాజాపురం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ పథకం క్రింద రూ. 10లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, యువ నాయకుడు కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ చేతుల మీదుగా భూమి పూజ గావించారు. అనంతరం వారు మాట్లాడుతు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తా వుందాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కమలా బాయ్, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఫైవ్రాన్ కమిటీ సభ్యులు నరేష్, జయరాం రెడ్డి, భాజాపురం క్రిష్ణ, కన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతా బాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు సభ్యులు ప్రభాకర్, గంగాధర్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులు తనిఖీ

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం పరిధిలోని సిద్దిరాంపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ గురువారం తనిఖీ చేశారు. పనులు జరుగుతున్న ప్రదేశాన్ని తనిఖీ చేసి కూలీలు హాజరు పట్టికను పరిశీలించారు. కూలీలకు రోజు ఎంత డబ్బు పడుతుంది సకాలంలో అందుతుందా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలి



కంబదూరు మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య మరియు చట్టపరమైన అవగాహన పెంపును లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక 16 రోజుల శిక్షణ కార్యక్రమం బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ – 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కంబదూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో బాలికల చట్టాలు, వారికున్న అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ దా బివన్ శ్రీదేవి అధ్యక్షత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలికలు చాలా స్ట్రాంగ్ గా ఉండాలని అప్పుడే స్ట్రాంగ్ నేషన్ తయారు చేసేకి అవకాశం ఉంటుందని అంతేకాకుండా బాలికలకు మనం భరోసా ఇవ్వగలిగితే వారు ఎంతటి క్లిష్టమైన లక్ష్యాన్నైనా సునాయసంగా చేరుకోగలరని జీవితంలో స్థిరపడగలరని బాలికలదే భవిష్యత్తు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి, ఓ ఎస్ సి మేనేజర్ శాంత కుమారి, సోషల్ వర్కర్ వెంకట్ కుమార్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే జీ బి వి, సూపర్వైజర్ పద్మజ, జి ఎం ఎస్ కెతేజశ్రీ ఇతర బోధనా సిబ్బంది మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## లారీనిఢీకొన్న ద్విచక్ర వాహనం

**-వ్యక్తి మృతి**

తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ సమీపంలో గురువారం లారీ ని ద్విచక్ర వాహన%శీ% ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాలు మేరకు కర్నూలు జిల్లా రామాపురం గ్రామ నికి చెందిన ఆనంద్, మద్దిలేటి తాడిపత్రి వైపు వెళ్తున్నారు. సజ్జలదిన్నె పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనం ముందువైపు వెళ్తున్న సిమెంట్ లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక వైపు ద్విచక్ర వాహనం ఢీ కొని ప్రమాదం జరిగినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆనంద్(20) అనే యువకుడు తీవ్ర గాయాలతో అక్కడికి ఇక్కడే మరణించగా, గాయపడ్డ మద్దిలేటి అనే వ్యక్తిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ప్రమాదం జరిగిన ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

### బస్సు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ బస్సు కింద పడి యువకుడు దుర్మరణానికి పాలయ్యాడు బంధువులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం మండలం టివిరాపురం గ్రామానికి చెందిన ఈశ్వర్ గురువారం తన సొంత పనుల నిమిత్తం రాయదుర్గం పట్టణానికి వచ్చి పనులు ముగించుకొని స్వగ్రామానికి బయలుదేరుతున్న సమయంలో వీరాపురం ఫారెస్ట్ ఏరియా లో ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు బస్సు కిందపడి దుర్మణానికి పాలయ్యాడు ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

### వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిన బిజెపి నాయకులు



రొద్దం, మేజర్ న్యూస్ : బిజెపి మండల అధ్యక్షుడు కేఈ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పెయి శత జయంతిని పురస్కరించుకుని ధర్మవరంలో జరిగే అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవి ష్కరణ మరియు ధర్మవరం నుండి ప్రారంభమవుతున్న అటల్ – మోదీ సుపరిపాలన రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రకు గురువారం రొద్దం మండల బిజెపి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీరుగంటి వేణుగోపాల్, తొగట రవిశంకర్, నారాయణరెడ్డి, లింగమయ్య, ప్రధాన కార్యదర్శి మనోహర్, మహాదేవ, శివారెడ్డి, సురేష్, విజయ భాస్కర్ రెడ్డి, నరేష్, నాగప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేజీబీవీని ఎపీసీ దేవరాజు పరిశీలన



తాడిమర్రి, మేజర్ న్యూస్ : కేజీబీవీ తాడిమర్రి పాఠశాలను ఎపిసి దేవరాజు సందర్శించారు. తన పర్యటనలో పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ విభాగాలపై సమగ్రంగా పరిశీలించారు. త్వరలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో, విద్యార్థులు మంచి ప్రిపరేషన్‌తో 100% ఫలితాలు సాధించే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తరువాత నిర్వహించిన స్టాఫ్ మీటింగ్‌లో మాట్లాడుతూ “ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, పాఠశాలకు మంచి పేరును తీసుకుని రావాలి” అని ఉపాధ్యాయులకు సిబ్బ ందికి సూచించారు. పాఠశాల అభివృద్ధి ఇంకా మెరుగ్గా కొనసాగాలని ఆకాంక్షించారు.

### వివాహ నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ సుధాకర్ కుమార్తె వివాహ నిశ్చితార్థం మండలంలోని దుబ్బార్లపల్లి గ్రామంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొన్నారు. శుభకార్యంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాప్తాడు నియోజకవర్గపు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు..

మడకశిర రూరల్ న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని దృఢ సంకల్పంతో చేపట్టిన స్టడీ అవర్స్ లో భాగంగా ఉదయం 8 గంటల నుండి స్టడీ అవర్స్ నిర్ణయించాలని ఆదేశాలు జారీ చేశారు.ఇందులో భాగంగా సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చే గ్రామీణ ప్రాంత విద్యార్థులు 48 మంది పాఠశాల సమయానికి ముందుగానే హాజరు కావలసిన సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం అందించడం కోసం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నరేష్,మరియు ప్రభాకర్ మధు హరీష్ యాదవ్ ప్రసాద్ మురళి బాబు లు కలిసి పాఠశాలలో వంట వారితో నీ వంతు సహకారం అందించాలని



అడిగారు.అడిగిన వెంటనే వారు స్పందించి తమమంతు సాయంగా సహాయాన్ని అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ భాస్కర్,విద్యా కమిటీ చైర్మన్ నరేష్,ప్రభాకర్ మధు హరీష్ యాదవ్ ప్రసాద్ మురళి బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వినతులు సమర్పించిన మంత్రి



పెనుకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయ భవనం లో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర మంత్రి కవితమ్మ పలు అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. పెనుకొండ నియోజకవర్గం లో గ్రామాల అభివృద్ధి, ఈ రోడ్లు, తారు రోడ్ల నిర్మాణానికి అధికంగా నిధుల కేటాయించాలని డిప్యూటీ సీఎంకు వింత పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సైతం పాల్గొనడం జరిగింది.

## ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి కి ప్రశంస



పెనుకొండ మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణ పరిధిలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎస్ ఈ లిఖిత్ కుమార్ నవంబర్ నెల 27 నుంచి డిసెంబర్ 6 వ తారీకు వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నీ పిర్ది జిల్లాలోని మనాలి, కులు నందు గల అటల్ బిహారీ వాజ్ పేయి మౌంటెనీరింగ్ అల్లైడ్ స్పోర్ట్స్ నందు జరిగిన జాతీయ అడ్వెంచర్ శిబిరం ను విజయ వంతంగా పూర్తి చేసుకుని కళాశాలను చేరుకున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జయప్ప, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డా ప్రతాప్ మరియు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి శిబిరం యొక్క అను భవాలను విద్యార్థులు మరియు అధ్యాపకులతో పంచుకున్నాడు అక్కడ అతి శీతల ఉష్ణోగ్రత వద్ద నదులు దాటడం, బోట్ రోయింగ్, తాడుతో నదిని దాట డం వంటివి నేర్చుకోవడం గొప్ప అనుభూతి అని తెలిపాడు .ఇలాంటి గొప్ప అవకాశం కల్పించి తన కళాశాలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపాడు.

## దివ్యాంగుడికి వాకింగ్ స్టాండ్ అందజేత



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణం లోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్న లింగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖాన్ ఆక్యుపం క్చర్ హాస్పిటల్ వారి సహకారంతో గురువారం కదిరి ఆర్డీవో శ్రీనివాసులు చేతుల మీదుగా దివ్యాంగుడికి వాకింగ్ స్టాండ్ ను ఉచితంగా అందజేశారు. అనంతరం ఆర్డిఓ ఖాన్ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో పేదలకు అంది స్తున్న ఉచిత వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇంతియాజ్ ఖాన్, లింగం ఫౌండేషన్ చైర్మన్ డి. అల్తాఫ్ భాషలను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు బాబూలాల్, మోహన్ బాబు, సాదిక్ ,మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

-రూ.46వేలు నగదు, 2సెల్ ఫోన్లు స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పోలీసులు ఇద్దరు పేకాటరా యుళ్లను గురువారం అరెస్టు చేశారు.పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ పరిసరాల్లో పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా ఇద్దరినీ అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.46వేలు నగదు,2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## గర్భిణులకు అన్నదానం



పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుగొండ నియోజకవర్గం లోని సోమందేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసు పత్రిలో వివిధ పరీక్షలు నిమిత్తం వచ్చిన గర్భవతులకు బద్రి హెూటల్ యజమాని మధుసూదన్ గుప్తా ఆయన కుమారులు బద్రి వంశీ కుటుంబ సభ్యులు కలిసి గర్భవతులకు పౌష్టికాహారం అందజేశారు. ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భవతులకు మధ్యాహ్నం సమయంలో భోజనం ఏర్పాటు చేయడం తమకెంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. అనంతరం మధుసూదన్ గుప్తా కి గర్భవతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓంకార్, ఆరోగ్య సిబ్బంది రవీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా భవనాలు, లే ఔట్ లను క్రమబద్ధరించుకోవాలి: ఎంపీడీవో



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పంచాయతీ అనుమ తులు లేకుండా అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా భవనాలను నిర్మిస్తే చర్యలు తప్పవని అనంతపురం ఎంపీడీవో పి. దివాకర్ తెలియ జేశారు. గురువారం ఆయన డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడుతో కలసి అనంతపురము మండలంలోని ఏ నారాయణపురం, రాజీవ్ కాలనీ పంచా యతీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భవన నిర్మాణాల యజమానులకు ప్రస్తుతము అమలు లో ఉన్న బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ గురించి అవగాహన కల్పించారు. ఎల్.ఆర్.ఎస్ కొరకు 23 జనవరి 2026, బి.పి.ఎస్. కొరకు 30 మార్చి 2026 వరకు గడువును ప్రభుత్వం ఇచ్చిందని,ఏ సదవకాశం వినియోగించుకోవాలని లేని లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం, రాజీవ్ కాలనీ పంచాయతీ కార్యదర్శులు రాఘవేంద్ర, రఘురాం పాల్గొన్నారు.

## మండలం సమన్వయకర్త ఈరలక్కప్ప కలిసిన మున్సిపల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి: రెహానా



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం పలారం స్వగ్రామం లో సమన్వయకర్త ఈరలకప్ప పూలమాల తో శాలువా కప్పి అభినందనలు తెలిపారు రెహానా మాట్లాడుతూ నాకు మున్సిపల్ విభాగంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నాపై నమ్మకం ఉంచి ఇంత పదవి ఇచ్చినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతు మరియు అన్వర్ ఖాన్, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు అరోన్ భాష, మాజీ కోఆప్షన్ మెంబెర్ ప్రక్రుదిన్, మైనార్టీ నాయకుడు సనావుల్లా, ఇర్ఫాన్, 12వ వార్డు కౌన్సిలర్ సీనా తదితర వైఎస్ఆర్సిపి నాయకులు అభినందించారు.

## వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీ మెరిట్ లిస్ట్ విడుదల

అనంతపురం, మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖ లో నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాంలో భాగంగా ఏప్రిల్ మాసంలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల కు సంబంధించి వివిధ రకాల ఉద్యోగాలు భర్తీ కోసం అప్లై చేసిన వారి సెలక్షన్ మెరిట్ లిస్ట్ విడుదల చేయడం జరిగింది. ఇందులో ప్రధానంగా సైకాలజిస్ట్, ఆడియోలజిస్ట్,ఆప్తల్మలజిస్ట్, ఫార్మసిస్ట్ అలాగే డేటా ఎంట్రీ ఆపరేటర్, పోస్టులకు సంబంధించి ప్రభుత్వ అధికారిక వెబ్సైటు w w w.anantapura mu.ap.gov.in నందు ఉంచడం జరిగిందని కావున పై ఉద్యోగాలకు అప్లై చేసిన అభ్యర్థులు వారి యొక్క పేర్లను మెరిట్ లిస్టులో చూసుకోవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## గుడిబండ మడకశిర మండల రైతులకు శుభవార్త

గుడిబండ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చే మడకశిర నియోజకవర్గం నందు గుడిబండ మండలం మరియు మడకశిర మండలంలో చింత గ్రీన్ ఎనర్జీ 8500 కోట్ల పెట్టుబడి తో 5800 మంది కి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా 2125 యూనిట్ల మెగా సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా ఏర్పాటు కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ తో ఈ సందర్భంగా గుడిబండ మండలం రైతులు ప్రజలు ఈ ప్రాజెక్టు కోసం అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గుడిబండ మండల తరపున, నాయకులు,ప్రజలు రైతులు,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంక్ పంపిణీ




పెనుకొండ, మేజర్ న్యూస్ : పెను కొండ నియోజకవర్గంలోని రాంపు రం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో చేనేత, జౌళి , బీసీ వెల్ఫేర్ సవితమ్మ ఆదేశాల మేరకు పంచాయతీ సర్పం చి శ్రీనివాసులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరికీ పాఠ్య పుస్తకాల గైడ్ లను పంపిణీ చేయడం చేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో వెళ్లాలని కోరారు. అలాగే విద్యార్థులకు ఎల్లవేళలా చదువుల విషయంలో నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, అలాగే తెలుగుదేశం పార్టీ వచ్చిన సమయం నుండి ఎంతో చక్కగా పాఠశాలలకు సన్న బియ్యం భోజనాలు, వారికి స్కూలు యూనిఫామ్‌లు, ఇస్తూ ప్రభుత్వం ఇస్తున్న మంచి పనుల గురించి వివరిస్తూ కాన్వెంట్ స్కూల్స్ కంటే అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని మంచి భవిష్యత్తును సరిదిద్దుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేస్ అథారిటీ చైర్మన్ ను కలిసిన ఎంపీ బి.కే



పెనుకొండ, మేజర్ న్యూస్ : ఢిల్లీలోని నేషనల్ హైవే స్ ఇండియా అథారిటీ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ ను హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కే పార్థసారథి మర్యాదపూర్వకం గా కలి శారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే రహదారుల విస్తరణ, పురోగతిపై చర్చించి వారికి ఎంపీ వినతి పత్రం అందజేశారు.

## అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్న మాజీ మంత్రి శంకర్ నారాయణ



పెనుగొండ, మేజర్ న్యూస్ : పెనుగొం డ పట్టణం లోని అయ్యప్ప స్వామి ఆలయం నందు నూతనంగా నిర్మించిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం, మండల పూజలో మాజీ మంత్రి శంకర్ నారాయణ పాల్గొన్నారు. సందర్భంగా పూజా కార్యక్రమంలో సైతం మాజీ మంత్రి పాల్గొనడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం కార్యక్రమం

పెనుకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను పీపీపీల పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వ ర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. సంతకాల ప్రతులను మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

## మహిళా టీచర్లకు ఫెస్టివల్

పెనుకొండ, మేజర్ న్యూస్ : మహిళా విద్య అభ్యున్నతి కోసం కృషిచేసిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జనవరి 4 5వ తేదీలలో హైదరాబాదులో రెండు రోజులపాటు మహిళా ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు మహిళా టీచర్లు తెలిపారు. ఇందులో భాగంగా మహిళా ఉపాధ్యాయులకు పాటలు నృత్యాలు కవిత్వం సెమినార్ ఇన్నోవేటివ్ సైన్స్ మోడల్స్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గం లోని మహిళా ఉపాధ్యా యులు ఈ అవకాశం లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

## కలెక్టర్‌ను అభినందించిన మంత్రి సవితమ్మ

పెనుగొండ, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో 11వ ర్యాంకు ఇచ్చారు. కలెక్టర్గా బాధ్య తలు చేపట్టి న శ్యాంప్రసాద్ తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ ఎప్పటి కప్పు డు ఫైల్స్ ను క్లియర్ చేస్తున్నారు. కలెక్టర్గా బాధ్యతలు చేపట్టాక 595 ఫైల్స్ స్వీకరించారు. వాటిలో 537 ఫైల్స్ క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఈ సం దర్భంగా జిల్లా మంత్రి సవితమ్మ కలెక్టర్ సేవలను అభినందించడం జరిగింది.

## హా.. సిటీలో

# ఎందుకోసం ఈ హంగామా!?



- అక్రమాస్తిపరులను చేరదీస్తున్నారంటూ ఆది నుండి ఆరోపణ
- లోనంతా ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు
- 31 రాత్రి కార్యక్రమం పై సర్వత్రా విమర్శలు
- ప్రభుత్వ అనుమతులు లేకుండా హా.. హంగామాకు సర్వం సిద్ధం
- ప్రజలకు రక్షణ కల్పించేది ఎవరు.. జరగకూడనిది జరిగితే బాధ్యత ఎవరిది?

**అనంతపురం, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ పరిధిలోని హార్మోనిసిటి అంటే తెలియని వారు లేరు. నల్లధనం పోగు చేసుకున్న పలువురు అధికారులకు, జిల్లాలోని పలువురు ప్రముఖులకు ఇదే పుట్టినిల్లు అన్న ఆరోపణ ఉంది. అహుడా నుండి ఒకలా అనుమతులు తీసుకొని లోనంతా మరోలా నిర్మాణాలు చేపడుతున్న చర్యలు తీసుకునే అధికారులు కనుచూపుమేరలో లేరన్నది జనం నానుడి. అయితే ఇంత చేస్తున్నా హా.. సిటీపై ఉన్నతంగా కరువు జిల్లాలోని ఉన్నతాధికారులకు, ముఖ్య పాలకులకు ఎందుకంత ప్రేమ అన్న విషయాలు కొందరికి మాత్రమే తెలుసు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ పాలకులకు హా.. సిటీలో విలువైన స్థలాలు, విల్లాలు అందిస్తున్నారు అన్నది మాత్రం కొందరికే తెలుసు. గతంలోను మేజర్ న్యూస్ పలు కథనాలను ఈ హార్మోనీ సిటీపై ప్రచురించడం జరిగింది. ఇదంతా మరవక ముందే మరింత అక్రమ నిర్మాణాలు హా.. సిటీలో బీజం వేయడానికి, వారి వారి భూ వ్యాపారాన్ని మరింత పెంచుకోవడానికి ఈ డిసెంబర్ 31 న ఓ భారీ హంగామా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిసింది. అయితే ఈ కార్యక్రమం కూడా ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు లేకుండా నానా హంగామా చేసి మరింత భూ వ్యాపారం చేసుకునేలా ప్రణాళికలకు శ్రీకారం చుట్టారని తెలిసింది. ఈ డిసెంబర్ 31 కార్యక్రమంలో భాగంగా పలువురు సినీ కమెడియన్లు, హీరోలు, హీరోయిన్లు, బుల్లితెర నటులతో కార్యక్రమం నిర్వహించి హా.. రకమైన హంగామాకు సర్వం సిద్ధం చేసుకున్నారని తెలిసింది. ఇది ఇలా ఉండగా అక్కడ అచ్చోట ఆ కార్యక్రమంలో జరగకూడనిది ఏదైనా జరిగితే బాధ్యత వహించేది ఎవరు? ఆ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు రక్షణ కల్పించేది ఎవరు? అన్నదే ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. మరి ఈ విషయంపై జిల్లాలోని పలువురు ముఖ్య అధికారులు, ముఖ్య పాలకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.




# టిడిపిది నైతిక పరాజయం

**అవినీతిని అడ్డుకుంటాం... అభివృద్ధిని అభినందిస్తాం**
**11మంది కౌన్సిలర్లను పార్టీ గుర్తిస్తుంది- వైసిపి ద్రోహులను సహించం**
**కమిషనర్ విప్ జారీ చేస్తాం చర్యలు తప్పవు**
**గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ**





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం చైర్మన్ పదవి దక్కించుకోవడానికి వైసీపీ కౌన్సిలర్లను అడ్డగోలుగా టిడిపి ఎమ్మెల్యే సురేంద్రబాబు హక్కున చేర్చుకుని గెలిచామని, చెప్పుకోవడం అధికారికంగా గెలిచిన, నైతికంగా టిడిపి పరాజయం చెందిందని మాజీ ఎంపీ తలారి రంగయ్య ఘాటు విమర్శలు చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి భారీ ర్యాలీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ టిడిపి అవినీతిని అడ్డుకోవడానికి ప్రజల పక్షాన నిలబడతామని, అభివృద్ధి చేస్తే అభినందిస్తామని మాజీ ఎంపీ పేర్కొన్నారు. తల్లి లాంటి వైసిపి పార్టీ ద్రోహులను సహించేది లేదని తేల్చి చెప్పారు. పట్టణంలో 24 వార్డులలో 19మంది వైసిపి కౌన్సిలర్లు గెలిచారని, అందులో కేవలం నాలుగు కౌన్సిలర్లు మాత్రమే టిడిపి గెలిచిందని, ఒకరు ఇండిపెండెంట్గా గెలిచారని గుర్తు చేశారు. గెలిసిన వైసిపి కౌన్సిలర్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు పక్కన పెట్టుకుని సాంకేతికంగా గెలిచిన, నైతికంగా ఎమ్మెల్యే ఓడిపోయారన్నారు. టిడిపి కౌన్సిలర్లు 11మంది, ఎంపీ ఎమ్మెల్యే ఓట్లతో గెలిచిన అది గెలుపు కాదన్నారు. 11మంది వైసీపీ కౌన్సిలర్లు వైసిపి పార్టీకి బలంగా నిలబడ్డారన్నారు. రాత్రికి రాత్రే పార్టీకి ద్రోహం చేసి, టిడిపి తీర్థం పుచ్చుకొని ప్రజలను ద్రోహం చేశారన్నారు. కష్టకాలంలో ఆర్థికంగా వైసిపి కౌన్సిలర్ నష్టపోయి స్థితిగతులు బాగా లేకున్నా, పార్టీ కోసం నిలబడిన 11మంది కౌన్సిలర్లను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీ గుర్తిస్తుందన్నారు. కొంతమంది వారి స్వలాభం కోసం పార్టీ పై గెలిచి, అమ్ముడుపోయారన్నారు. ఇలాంటి వ్యక్తులు ప్రజల మధ్య ఉండగలరా, వీరికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. పార్టీ కోసం నిలబడ్డ 11మంది కౌన్సిలర్లను వైసీపీ కార్యాలయంలో ఘన సన్మానం చేసి, కృతజ్ఞతలు తెలిపి కౌన్సిలర్లను వారి ఇంటికి వైసీపీ పార్టీ నాయకులతో కలిసి గౌరవంగా వదిలి వచ్చామన్నారు. పార్టీ కోసం 11 మంది నిలబడిన వారికి సన్మానం చేస్తూ మాజీ ఎంపీ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి కార్యకర్తను అండగా ఉండి కాపాడుకుంటామని మీడియా సమావేశంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# " రైల్వే కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకై మెరుగైన వైద్యం.."

**-రూ.3.14 కోట్లతో అధునాతన ఐ సి యూను ప్రారంభించిన పిన్సిపల్ సిఎండి డాక్టర్.నిర్మలా రాజారాం...**

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రైల్వే కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకై ఖర్చులకు ఏమాత్రం వెనుకాడకుండా మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్. నిర్మలా రాజారాం, డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తాలు వెల్లడించారు. స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని గురువారం రూ. 3 కోట్ల,14 లక్షల, 49 వేల,830 రూపాయల వ్యయంతో కొత్తగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన యాంత్రిక, సాంకేతిక పరికరాలతో కూడిన 10 పడకలుగల సెంట్రలైజ్డ్ ఏసీ ఇన్సెంటివ్ కేర్ యూనిట్ (ఐసియూ) తోపాటు, పునర్నిమించిన పురుషుల మెడికల్, మహిళల మెడికల్ వార్డులను వారు ఈసందర్భంగా ప్రారంభించారు. అనంత మాట్లాడుతూ ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్లో 31,143 మంది లబ్ధిదారులకు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం డివిజన్, జోన్ పరిధిలో వివిధ కార్పోరేట్ ఆస్పత్రులతో అవగాహన (ఎంఓయు)లు కల్పించుకొని లబ్దిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగుచర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు డి ఆర్ ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్.వేణు గోపాల్ రెడ్డి, గతిశక్తి సిపిఎం రామక్రిష్ణారెడ్డి, అదనపు సీనియర్ డి ఎం ఓ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్.మురళీ మోహన్, ఆయా విభాగాల ఉన్నతాధికారులు వై. సందీప్, జి.బి.ఎస్ శ్రీనివాసులు,కె.శ్రీనిభాష్, ఆర్.నాగేశ్వరరావు, వి.వి.ఎస్. శ్రీకార్, రైల్వే ఆసుపత్రి వైద్యులు మధుకుమార్, హసీనా బేగం, నాగరాజ్ యాదవ్, హరిత, రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి ఎస్. విజయకుమార్, కోశాధికారి శ్రీనివాస్ శర్మ, సి ఎం ఎస్ కార్యాలయ, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఏ తల్లి బిడ్డకు జన్మనిస్తూ మరణించరాదు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** ఏ తల్లి బిడ్డకు జన్మనిస్తూ మరణించరాదని జన్మించిన ఏ శిశువు మరణించరాదని, శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫై రోజా బేగం పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఫైరోజా బేగం అధ్యక్షతన శ్రీ సత్య సాయి జిల్లా నందు గత త్రయ్ మాసము నందు సంభవించినటువంటి మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం గురువారం శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమము లో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మధుసూదన్ డి పి ఎం ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ ,జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ కే సురేష్ బాబు పుట్టపర్తి ఉపాధి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్ కుమార్ , డి పి హెచ్ ఎన్ ఓ శ్రీమతి వీరమ్మ ,చిన్న పిల్లల వైద్యులు సాయికుమార్, ప్రసూతి వైద్య నిపుణులు అస్తరున్నిసా, పాల్గొని జిల్లా లో ఇటీవల జరిగిన ఒక మాతృ మరణము, 13 శిశుమరణాల పై అధికారులు సమీక్షించారు. సంబంధిత వైద్యాధికారులు తల్లి గర్భం దాల్చినప్పటి నుండి గర్భవతి అయిన తల్లి ప్రసవం తర్వాత లేదా ప్రసవం సమయంలో మరణించుటకు గల కారణాలను క్షుణ్ణంగా వివరించారు. అవసరమైన చర్యలు చేపట్టి మాతృ మరణాన్ని నివారించి ఉండవచ్చునని సంబంధిత వైద్యాధికారి పర్యవేక్షకులు ఆరోగ్య కార్యకర్తలు ఆశా అంగన్వాడి కార్యకర్తలకు కమిటీ సూచించడమైనది, అనంతరం 13 మంది పురిటి పిల్లల మరణాలపై సమీక్ష నిర్వహించారు.అనంతరం హాజరైన వైద్యాధికారులను సిబ్బందిని ,ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కమిటీ సభ్యులు మాట్లాడుతూ మున్ముందు "జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదని- జన్మించిన ఏ శిశువు మరణించకూడదనీ సూచించారు. సిబ్బంది వారి వారి స్థాయిలో అవసరమైన సేవలు అందించాలని సూచించారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ సమీపంలో గల సేవాగాడ్ నందు గిరిజన బాలుర పాఠశాలను గురువారం గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు అనంతరం ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న పౌష్టికాహారం సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులపై నిర్లక్ష్యం చేయకూడదని పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కు ఉపాధ్యాయులకు హెచ్చరించారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజన్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఆయన తెలియజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉండేందుకు సరైన సదుపాయాలు లేవని దాంతో పాఠశాలకు వచ్చేందుకు ఇబ్బందికరంగా ఉందని కొందరు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే శిథిలమైన రూములకు మరమ్మత్తులు చేయించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పాఠశాలకు వచ్చిన పేరెంట్స్ కు కనీసం కూర్చోవడానికి బెంచీలు లేవని తెలపడంతో వెంటనే పది బెంచీలు ఏర్పాటు చేస్తామని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాయకులు యుగంధర్, రమేష్, రాజా, మాజీ సర్పంచ్ సర్పంచ్ మల్లికార్జునతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పప్పుశనగ పంట భీమా పై రైతులకు అవగాహన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజన్ కోఆర్డినేటర్ సయ్యద్ నబీ రసూల్ ఆధ్వర్యంలో పప్పు సెనగ పంటల భీమాపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ సహకార సంఘంలో అప్పు తీసుకున్న పప్పుశనగ రైతులు పంట బీమా కింద ఎకరాకి రూ.450లు చెల్లిస్తే, తుఫాను వల్ల గాని, వాతావరణం మార్పుల వల్ల పంట నష్టం వాటిల్లితే పంటల భీమా వస్తుందని జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ పాండురంగ, మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, వెంకట నారాయణ, సురేష్, ఈశ్వర్ తిమ్మప్ప, సంజీవులు, లింగన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురం జిల్లా పరిషత్ పాఠశాల నందు స్క్రబ్ టైఫస్ వ్యాధిపై విద్యార్థులకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతరం వేద సిబ్బంది మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ ఓరియంటియా సుట్స్ గమూషి వల్ల కలిగే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్, చిగ్గర్ మైట్ లార్వా ద్వారా వ్యాపిస్తుందని, ఇది పెరియాన్ క్రోక్వరసర్ ద్వారా మానవులకు వ్యాపిస్తుంది. సామాన్యంగా ఇవి పొదలు, గడ్డి భూములు, అడవులు, తేమతో కూడిన గాలిలో కనిపిస్తుంది అన్నారు. వ్యాధి లక్షణాలు అధిక జ్వరము, తీవ్రమైన తలనొప్పి, రోడీ నొప్పులు, చలి మరియు మంట, ఎరుపు దద్దర్లు, రెండు లేక మూడు రోజులు జ్వరం ఉంటే, ఎరుపు దద్దర్లతో జ్వరం వస్తే, నల్లటి పట్టు వస్తే డాక్టర్ని సంప్రదించాలన్నారు. సరైన మందులు వేయగానే చాలా వేగంగా తగ్గ అన్నారు. చికిత్స ఆలస్యమైతే ప్రాణాంతకం అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జాఫర్ (ఎం పి హెచ్ ఈ ఓ) మహాదేవి (ఏఎన్ఎం) రామాంజనేయులు (ఎం పి హెచ్ ఏ) విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు పొలంలో చిక్కిన జింక పిల్ల

### -ఫారెస్ట్ అధికారులకు అందజేత



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామానికి చెందిన బెస్త నాగరాజు అనే రైతు బందూరు రోడ్డు లో గల గ్రామం తన వరి పొలం లో ఒక చిన్న జింక పిల్లను కుక్కలు వేటాడుతూ ఉంటే కుక్కల భారీ నుండి జింక పిల్ల ప్రాణాలను కాపడి బొమ్మనహాల్ పోలీసులకు గురువారం అందజేశారు. ఈ విషయం ఫారెస్ట్ అధికారులకు తెలియపరచి ఫారెస్ట్ అధికారుల ఉత్తర్వుల మేరకు రాయదుర్గం ఫారెస్ట్ వాచర్ అయిన బొమ్మన్న అప్పగించడం జరిగిందని బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్ తెలిపారు.

## ప్యాడ్స్, పలకల పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు యోగా, ఆటలు నేర్చుకుంటే శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగి ఉంటారని సామాజిక కార్యకర్త చింత గింజల కేశవ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ ( సెంట్రల్ ) ప్రాథమిక పాఠశాలలో సామాజిక కార్యకర్త చింత గింజల కేశవ్, విద్యార్థులకు రాసుకోవడానికి ప్యాడ్స్, పలకలను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ఎన్ వి వి కే కేంద్రం ద్వారా విద్యను అభ్యసించే ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్యాడ్స్, పలకలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి వి కే ఉపాధ్యాయిని పద్మావతి పాల్గొన్నారు.

## పదవ తరగతి నూరు శాతం

# ఉత్తీర్ణతకు కృషి చేస్తా

### - బొమ్మనహాల్ ఎంపీడీవో విజయ భాస్కర్



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచుటకు ప్రతి మండల స్థాయి అధికారి ఒక ఉన్నత పాఠశాల దత్తత తీసుకోవాలని ఆదేశాల ప్రకారం గురువారం బొమ్మనహాల్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. బొమ్మనహాళ్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులతో ఉన్న పరిచయం చేసుకొని పట్టుదలతో చదివి మంచి ర్యాంకులతో పాస్ కావాలని తెలియజేశారు. నేను ఎంపీడీవో గా దత్తత తీసుకున్న పాఠశాలను నూరు ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులతో సమాసమై చర్చించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణము పరిశుభ్రముగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసీపీ కౌన్సిలర్లకు

# భారీ రక్షణ కల్పించిన డి.ఎస్.పి



కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ : పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు పోలీసులు కట్టదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తూ, ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో గట్టి బంధ బస్సు నిర్వహించారు. ఒక వైపు వైసీపీ కౌన్సిలర్లకు రక్షణ కల్పిస్తూ డిఎస్పి, మరోవైపు వైసీపీ నాయకులను తాళ్లతో అడ్డగించి, వారిని మున్సిపల్ కార్యాలయం వైపు రాకుండగా డిఎస్పి పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించారు. ఇదే విషయం టిడిపి నాయకులను అడ్డగించకుండా, వైసీపీ నాయకుల పార్టీ కార్యకర్తలు మాత్రమే ఎందుకు అడ్డగిస్తున్నారని కొద్దిపాటి డిఎస్పి తో వైసిపి నాయకులు ఘర్షణకు దిగారు, పోలీసులు జోక్యం చేసుకొని, ఇరు పార్టీ కార్యకర్తలను, మున్సిపల్ కార్యాలయం వైపు రాకుండగా పగడ్బందీగా డి.ఎస్.పి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## వాజ్పేయి శతజయంతి ఉత్సవాలకు తరలిన బీజేపీ శ్రేణులు



తాడిమర్రి మేజర్ న్యూస్ - భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి పురస్కరించుకొని ధర్మవరంలో గురువారం నిర్వ హించిన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి తాడిమర్రి మండలం లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. బీజేపీ మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో కాన్వాయ్ రూపంలో వాహనాలు ధర్మవరం వైపు ప్రయాణం సాగించాయి. ఈ సందర్భంగా తాడిమర్రి నియోజకవర్గ బీజేపీ బాధ్యులు గంగలకుంట గోపాల్ రెడ్డి స్వయంగా కార్యక్రమం ప్రారంభానికి ముందు బయలుదేరిన బస్సులు, ఇతర వాహనాలను పరిశీలించి, సురక్షితంగా ప్రయాణించాలన్న దృష్ట్యా ప్రత్యేక సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో అనేక మంది కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ వాజ్పేయి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. బీజేపీ నాయకులు ఆరువేటి గంగాధర్. మండల బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆల్ ఇండియా మహాసభలకు తరలి రండి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : డిసెంబర్ 31నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని బెలుగుప్ప మండలంలో వాల్ పోస్టర్లను గురువారం విడుదల చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో భారీ బహిరంగ సభ కు కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్కీముల్లో పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులు హమాలీ లకు సమగ్ర చట్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, తదితర అంశాలపై ఈ మహాసభల్లో చర్చ జరిపి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. 2026 జనవరి 4వ తేదీ జరిగే భారీ బహిరంగ సభలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి, ఎం నాగమణి సిఐటియు మండల నాయకులు సుజాత, భీమన్న, వన్నూరు స్వామి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గంగవరంలో వైసీపీ

# గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిక



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో వైస్సార్ గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంగవరం గ్రామ కమిటీ అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ నంజుండప్ప, అలాగే రైతు విభాగం అధ్యక్షులు గా జి నరసింహప్ప, మహిళా విభాగం అధ్యక్షులుగా గొల్ల ప్రమీలమ్మ, బీసీ సెల్ విభాగ అధ్యక్షులుగా గొల్ల నవీన్ యాదవ్, యూత్ విభాగ కమిటీ అధ్యక్షులుగా బోయ నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రసాద్, రామాంజనేయులు, సునీల్, భరత్ రెడ్డి, రాము, చిన్న మస్తాన్ వలి, దశరథ రామ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2011 కు ముందు ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

### కోనంకి అశోక్ కుమార్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** 2011 ముందు నియ మించబడిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం నూతనంగా చేపట్టిన టెట్ పరీక్షల నుండి మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నూతనంగా చేపట్టిన విద్యా విధానంలో భాగంగ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా టెట్టు పరీక్ష రాయాలని ఆదేశించడం జరిగిందన్నారు. సుమారు 14 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ తదితర పరీక్షల ద్వారా ఎంపికై విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ప్రస్తుతం విధి నిర్వహణలో భాగంగా తీవ్ర పని ఒత్తిడికి గురి అవుతున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో వారు టెట్ పరీక్షకు సిద్ధం కావడం భారం గా మారుతుంద న్నారు. వారి సర్వీసు ఆధారంగా టెట్ పరీక్షల నుంచి మినహాయించాలని అలాగే



మద్యాంతర భృతిని విడుదల చేయాలని కోరారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షుడిగా పి నాగేంద్ర, గౌరవ సలహా దారుగా సైపుల్ల, గౌరవ అధ్యక్షులుగా పీరు నాయక్, ప్రధాన కార్యదర్శిగా నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా రమేష్, కార్యదర్శులుగా మదన్, రామాంజి, నాగలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు లు, రాష్ట్ర కౌన్సిలర్ బికే.ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కమ్మయ్యగారి పల్లిలో నూతన త్రాగు నీటి పైప్‌లైన్ ఏర్పాటు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం శెట్టిపల్లి పంచాయితీ పరిది లోని కమ్మయ్యగారి పల్లిలో నూతన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. పద్మభూషణ పురస్కార గ్రహీత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో ఈ పనులు పూర్తయ్యా యి.గ్రామానికి తాగునీటిని సమయానికి అందించేందుకు చేపట్టిన ఈ పైప్‌లైన్ ఏర్పాటు పనులు వేగంగా ముగిసినందుకు గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో గ్రామస్తులు అధికారులను, ప్రజా ప్రతినిధులను అభినందించారు.గ్రామ అభివృద్ధికి ఇలాంటి సేవలు నిరంతరం అందించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు విజయ్ కుమార్ లక్ష్మి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రైవేట్ రిజర్వేషన్ల బిల్లును

# ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురండి

**- పార్లమెంట్ ఆవరణంలో ఎంపీలను కోరిన వీఎం రవిశంకర్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రైవేట్ రంగంలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని దేశ రాజధానిలోని పార్లమెంటు ఆవరణంలో డీఎంకే పార్లమెంటు సభ్యురాలు కనిమోలి , పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ వంశీ , తిరుపతి ఎంపీ ప్రసాదరావు ను ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ గురువారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 60 కోట్ల ప్రజలు రోజుకు రెండు పూటలా భోజనం లేనివారు .. ఉన్నారని ప్రశాంత్ కిషోర్ తెలిపిన సందర్భంలో ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు లకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఈ పాలసీను 2007 నుంచి ఉత్తరప్రదేశ్లోని మాయావతి ప్రభుత్వం అమలు చేసిందని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఎం ఎస్ ఎంఈ పాలసీలో కల్పనాత్ రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2019లో రిజర్వేషన్లు తీసుకొచ్చారని , రెండు సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదిత్యనాథ్ యోగి ఆధ్వర్యంలోని కూడా రిజర్వేషన్ పాలసీని క్యాబినెట్



ద్వారా పాస్ చేసిందని ఆయన ఎంపీలకు గుర్తు చేశారు. గత సంవత్సరం కేంద్ర న్యాయ సామాజిక న్యాయశాఖ మంత్రి రామదాసు అతవాలే కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారని, ప్రస్తుత ప్రైవేటీకరణ కాలంలో క్లాస్ ఫోర్ ఉద్యోగాలు ఔట్సోర్సింగ్ ద్వారా కల్పించడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు దూరమయ్యాయని, కనీసం నాలుగో తరగతి ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. దేశంలో ప్రస్తుతం ఈ అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతూ ఏకాభిప్రాయం కూడా సాధ్యమవుతున్న సందర్భంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.

## మొక్కజొన్న పండించిన రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి సిపిఐ డిమాండ్..



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్యకు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని మెంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగని ఆదుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలను రైతులకు సక్రమంగా అందడం లేదని మొక్కజొన్న రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక చాలామంది అప్పుల పాలయ్యారనీ అప్పుల వల్ల ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన రైతులకు కుటుంబాలకి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు డి. బాబు, చౌళూరు రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులను కోల్పోయిన అమ్మాయిలకు భరోసా ఇచ్చిన పాత్రికేయులు

### రూ. 61,000 ఆర్థిక సాయం అందజేత

**హిందూపురం మేజర్ న్యూస్:** తల్లి తండ్రి లేరని అధైర్య పడకూడదని పాత్రికేయులు అందరూ మీకు అండగా ఉంటామని అనాథలైన అమ్మాయిలకు హిందూపురం పాత్రికేయులు భరోసా ఇచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండల కేంద్రంలోని భజంత్రీ గోపాల్ ఇటీవల గుండె పోటు తో మృతి చెందాడు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఇతని భార్య సైతం మృతి చెందింది. తల్లిదండ్రులు ఇద్దరు ఒకరి తరువాత ఒకరు మృతి చెందడంతో వారిద్దరికీ ఉన్న ఇద్దరు ఆడబిడ్డలు అనాథలైనారు. ఇందులో పెద్ద కూతురు అక్షిత పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపిసి చదువుతున్నది. ప్రథమ సంవత్సరంలో 440 మార్కులకు గాను 436 సాధించింది. చదువులో రాణిస్తున్న ఆ అమ్మాయిలను ఆదుకోవడం తో పాటు వారికి అండగా నిలవాలని హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 46 మంది పాత్రికేయులు రూ. 61 వేలు నగదును ఆడబిడ్డల ఉన్నత చదువుల కోసం గురువారం వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత అమ్మాయిలకు భరోసా ఇస్తూ పాత్రికేయులందరూ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే సహాయాన్ని అందిస్తామన్నారు. అదే విధంగానే చదువులో రాణిస్తున్న ఆ అమ్మాయిలను ఆదుకోవడానికి దాతృత్వం తో దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని పాత్రికేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రామాంజనేయులు, ప్రశాంత్, రమేష్,షబ్బీర్, ఆంజిన మూర్తి, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శుల శిక్షణ తరగతుల నిర్వహణ.

**- హాజరైన మండల కన్వీనర్ కల్లు మరి నాగరాజు.**



**మడకశిర, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శిక్షణ తరగతులకు మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ, మండల పార్టీ అధ్యక్షులు గా తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి తొలుతగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు అయిన తర్వాత తన అనుభవాలను సమావేశం లో వివరిస్తూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## వంద రోజులైనా అదనంగా 50 రోజులు ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి..

**కూడేరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని, గురువారం ఏపీఓ పోలేరయ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు మండలంలోని అన్ని గ్రామాలలో అడిగిన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీలకు ఇప్పటివరకు బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని, ఉపాధి హామీ పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని పనిముట్లు గడ్డపార పారా గంప ఇవ్వాలని 100 రోజులు పూర్తి అయిన వారికి అదనంగా 50 రోజులు పనులు కల్పించాలని, ఉపాధి హామీ పనులలో వస్తున్న మార్పులు పైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్ కరీం సాబ్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బయలుదేరిన బిజెపి నాయకులు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణకు మండల అధ్యక్షుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో లేపాక్షి నుంచి బిజెపి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన గుర్తుగా ధర్మవరం పట్టణంలో విగ్రహ ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిరివరం మూర్తి, ఈడిగ ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.










# కష్టజీవులు ఉన్నంతవరకు కమ్యూనిజానికి అంతం లేదు

**- శతాబ్ద ఉత్సవాల స్ఫూర్తితో ఫాసిస్ట్ శక్తులను ప్రతిఘటిద్దాం**

**- కమ్యూనిస్టు ఉద్యమ అమరవీరుల సన్మాన సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా**

**- భూ పోరాటాల ద్వారా పేదలకు భూములు పంచిన ఘనత ఎర్రజెండాలదే**

**- సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సమాజంలో కష్టజీవులు ఉన్నంతవరకు కమ్యూనిజానికి అంతం లేదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా పేర్కొన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ వేదికగా సిపిఐ జిల్లా కమిటీ నేతృత్వంలో గురువారం జరిగిన అమరవీరుల సన్మాన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ అనంతపురం ప్రాంతంకు చెందిన నీలం రాజశేఖర్ రెడ్డి సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఉన్న సమయంలో పార్టీ సిద్ధాంతకర్తగా తాను ఎన్నోసార్లు అనంతపురం సందర్శించానని తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ప్రజాసంక్షేమం కోసం తమ వ్యక్తిగత జీవితాలను, ఆస్తులను అర్పించారని ఆయన గుర్తు చేశారు. భారతదేశం వలసరాజ్యంగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీ రెండూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన సందర్భాలను గుర్తుచేశారు. కమ్యూనిస్టు కార్యకర్తలపై బ్రిటిష్ పాలకులు అణచివేతలు, కుట్ర కేసులు నమోదు చేశారని, ఎంగెజ్ వంటి కార్యకర్తలను ఉరిశిక్ష విధించారని రాజా పేర్కొన్నారు.పూర్ణ స్వరాజ్ నినాదాన్ని భారత కమ్యూనిస్టు పార్టీనే మొదటగా ఇచ్చిందని, స్వాతంత్ర భారత్‌కు రాజ్యాంగం అవసరం అనే విషయాన్ని కూడా కమ్యూనిస్టులే స్పష్టంగా ప్రతిపాదించారని రాజా తెలిపారు.

భారత కమ్యూనిస్టు పార్టీ 1925లోనే ఆవిర్భవించిందని గుర్తుచేసిన రాజా, స్వాతంత్రోద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. పార్లమెంటులో ఎన్నోసార్లు దీనిపై మాట్లాడినట్టుగా ఆయన పేర్కొంటూ, ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ పాలకులకు అనేకసార్లు సహకరించిందని ఆరోపించారు.

ప్రస్తుత పరిస్థితులు దేశానికి ప్రమాదకరమని ఆయన అన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం విలువలను పీఠికలో పొందుపరచినా, మతవాదులతో ఎప్పుడూ రాజీపడలేదన్నారు.ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలోని లౌకిక, సోషలిస్టు పదాలను తొలగించి దేశాన్ని మత రాజ్యంగా మార్చే ప్రయత్నం చేస్తోందని రాజా తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో బిజెపికి చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ వంటి నేతలు మద్దతు ఎందుకిస్తున్నారని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టుల చరిత్ర త్యాగధనమయినదని, ఇటువంటి చరిత్ర కల కమ్యూనిస్టులు మతాధారిత ప్రభుత్వాల ఎదుట తప్పకుండా పోరాటం కొనసాగిస్తారని రాజా ప్రకటించారు.

**భూ పోరాటాల ద్వారా పేదలకు భూములు పంచిన ఘనత ఎర్రజెండాలదే - సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ**

స్వాతంత్రోద్యమంలో అలుపెరగని పోరాటాలు సలిపిన ఎర్రజెండా పేదవాడికి భూమి దక్కేవరకు ఉద్యమాన్ని కొనసాగించిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది అసువులు బాసి 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచిన ఘనత సాధించిందన్నారు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్బంధాలకు ఎదురొడ్డి భూస్వాముల చెరలో ఉన్న వేల ఎకరాల భూమిని పేదలకు పంచి దున్నేవాడికి భూమి నినాదాన్ని బలంగా తీసుకెళ్లారని చెప్పారు. ఐదుకల్లు సదాశివన్,నీలం రాజశేఖరరెడ్డి,తరిమెల నాగిరెడ్డి,వి.కె.ఆదినారాయణ రెడ్డి, గుత్తి రామకృష్ణ, బంగి రామప్ప, బంగి ఎర్రి స్వామి, పి ఎస్ శర్మ వంటి స్వాతంత్ర ఉద్యమ నాయకులు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్డీఏ కూటమి 12 నెలల పాలనలో రూపాయితో డాలర్ మారకం విలువ 90 రూపాయలకు చేరిందని త్వరలోనే అది వంద రూపాయలకు చేరిపోతుందని మోడీ సాధించిన ఘనత ఇదొక్కటేనన్నారు. 1964లో చీలిపోయిన సిపిఐ పార్టీ ఆ తర్వాత మరింత బలహీన పడిందని గుర్తు చేస్తూ రాబోవు రోజుల్లో వామపక్ష పార్టీలన్నీ పునరేకికరణ కావాలని బలంగా కోరుకుంటున్నట్లు చెప్పారు. కేరళలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావడంతోనే అక్కడ అక్షరాస్యత 100 శాతానికి చేరుకుందని, పేదరికం రూపుమాపేలా చేశారని గుర్తు చేశారు . సమ సమాజ స్థాపన కోసం ఎర్రజెండా ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. మావోయిస్టులను చర్చలకు పిలిచి కాల్చి చంపడం చూస్తుంటే నరేంద్ర మోడీ అమిత్ షాలు ఏం సాధించాలనుకుంటున్నారో తెలియడం లేదన్నారు.నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి వచ్చి వామపక్ష పార్టీలతో కలిసి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**మూడో ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నం చేద్దాం**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి . ఈశ్వరయ్య**

రాష్ట్రంలో తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక ఏర్పాటుకు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపిస్తుందని రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య వెల్లడించారు. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ముగ్గురూ ముగ్గురేనని రాష్ట్ర ప్రజల బాగోగులు వారికి పట్టవని భారతీయ జనతా పార్టీతో ఒప్పందాలతో ముందుకు సాగుతున్నారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగానే ప్రజలకు ఫలాలు అందాయని గుర్తు చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ అజెండాను రాబోవు రోజుల్లో గ్రామ గ్రామానికి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు . రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టుల సాధనలో రాయలసీమ కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటు కోసం సిపిఐ ముందుండి నడిపిస్తుందని ఇందుకోసం బడుగు బలహీన వర్గాలు, వామపక్ష భావజాలంతో కలిగిన పార్టీలన్నీ ఏకం కావాలని ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఆతిరథ మహారథులు ఉదయించి సూర్య కాంతి వెలుగును భారతదేశమంతా వ్యాపింప జేశారని, మహానుభావుల ఉద్యమాల బాటలో నేటి తరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు పయనించాల్సిన అవసరమాసన్నమైందనీ తెలిపారు. అనంతరం దాదాపు 250 మంది సిపిఐ అమరవీరుల కుటుంబాలను శతాబ్ద ఉత్సవాలకు ఆహ్వానించి సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు సి.జాఫర్,జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డిల చేత గౌరవంసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. సంజీవప్ప, బి.కేశవరెడ్డి, పి.రామకృష్ణ, జి.గోపాల్ ఎన్.శ్రీరాములు, తలారి నారాయణస్వామి, ఏ.పద్మావతి, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద వడుగూరు సూర్యనారాయణ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సి. లింగమయ్య తలారి రంగయ్య, బి.రమణయ్య, శ్రీశైలం రాజేష్ గౌడ్,నాగార్జున, ఈ.కుల్లాయిస్వామి,కె.సంతోష్ కుమార్,మల్లికార్జున,మేకల రమేష్, చెన్నప్ప యాదవ్,పెద్దయ్య, జి. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పథంలో మడకశిర నియోజకవర్గం

**టిఎన్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిట్నడుకు మహా లింగప్ప**



**అమరాపురం మేజర్ న్యూస్:** మడకశిర నియోజక వర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని టి ఎన్ టి ఎస్ సి నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిట్నడుకు మహాలింగప్ప అభిప్రాయపడ్డారు. వారు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా మడకశిర నియోజకవర్గం గుడిబండలో 8500 కోట్ల పెట్టుబడులతో చింత గ్రీన్ ఎనర్జీ కంపెనీ ద్వారా పెట్టుబడులు ఆకర్షించడం స్థానిక పేద ప్రజల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ 5800 మందికి అవకాశాలు కల్పించే దిశగా 2.125 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు రాబోతున్నట్లు ప్రచురితం కావడం నియోజకవర్గ ప్రజలందరికీ ఎంతో హర్షించదగ్గ విషయమని నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు చిట్నడుకు మహాలింగంప్ప పేర్కొన్నారు. ఈ అవకాశం వచ్చేందుకు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండమల దిబ్బే స్వామి ఇలా కృషితో నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# వాజ్పేయ్ విగ్రహావిష్కరణకు హాజరైన కూటమి నాయకులు

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని మొట్టమొదటిసారిగా ధర్మవరంలో ఏర్పాటు చేయనుండడంతో కూటమి నేతలు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఈ బృహత్తర కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిజెపి టిడిపి జనసేన నేతలు తరలి రావడంతో ధర్మవరం జన సమర్ధంగా మారింది. ఈ ఆవిష్కరణలో కూటమి నాయకులు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య చందా రాఘవ, కొత్తపేట ఆది, జింక పురుషోత్తం, ఫనికుమార్, బొట్టు కిష్ట, జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి, లింగమయ్య, వీరన్న, విజయ్ చౌదరి, రాంపురం శీన, గంగారపు రవి, ధనుంజయ



నాయుడు, చిగిచెర్ల పార్థారెడ్డి, రాఘవరెడ్డి, చిగిచెర్ల ఆనంద్, ఆజాద్, బిజెపి నాయకులు అంగజాల రాజు, డోలా రాజారెడ్డి, జనసేన నాయకులు బెస్త సీనా తదితరులు పాల్గొన్నారు.



## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని బుగ్గ వద్ద ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి గురువారం రూరల్ పోలీసులతో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. లైసెన్స్ ,హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు 20 కేసులు నమోదు చేసి,20,700 చలానాలు విధించినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. ఖచ్చితంగా వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.రికార్డులు సక్రమంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే వాహనాలను స్టేషన్ కు తరలిస్తామని హెచ్చరించారు.

## బుగ్గ రామలింగేశ్వరుని, చింతలరాయుని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పురాతన క్షేత్రాలను మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి గురువారం సందర్శించారు. భుజానికి శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాదులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.జేసీ ప్రభాకర్ రెడ్డి భుజానికి జరిగిన శస్త్ర చికిత్స తో పూర్తిగా కోలుకోవడంతో ఆయన గురువారం హైదరాబాదు నుండి తాడిపత్రి పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జెసికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన పెన్నా నది ఒడ్డున వెలిసిన బుగ్గ రామలింగేశ్వర దేవాలయాన్ని సందర్శించారు.శివపార్వతుల ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచరణతో ఆశీర్వదించారు. అలాగే శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. చింతల రాయుడిని, ఆనందవల్లి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జేసిని అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా బీఎల్ఓ, ఆల్ పార్టీ మీటింగ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** తప్పులులేని ఓటరు జాబితా తయారు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రాయదుర్గం ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ సమావేశ భవనం మరియు చాంబర్ లో విడివిడిగా గురువారం నిర్వహించిన బీఎల్ఓ, అఖిల పక్షపార్టీల సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. సమావేశభవనంలో నిర్వహించిన బీఎల్ఓ సమావేశంలో కుర్చీలు లేకపోవడంతో చాలామంది బీఎల్ఓ లు, వీఆర్ఓ లు బయట నిలబడడం ఇందుకు నిదర్శనం. అలాగే ఎన్నిసార్లు చెప్పినా ఓటర్ జాబితాలో మార్పులు జరడం లేదని అసంతృప్తితో తహసీల్దార్ చాంబర్ లో నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ కు కూటమి పార్టీలైన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు హాజరుకాలేదు. ఈ సమావేశాల్లో ఈ ఆర్డీఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా బీఎల్ఓ లు అవగాహన కల్పించి , ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి అన్ని పార్టీల నాయకులు తమవంతు సహకారం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఈడీటీ సుజాత, వైఎస్సార్పీ నాయకులు మేకల శ్రీనివాసులు, మల్లికార్జున, ఆప్ పార్టీ వెంకటరమణ, ఉలుగప్ప తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ ఎన్ఎస్ఎస్ క్యాంప్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల లో జాతీయ సేవ పథకం యూనిట్ 3 ఆధ్వర్యంలో రాప్తాడు మండలం రామనేపల్లి గ్రామం లో 7 రోజుల స్పెషల్ క్యాంపు గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నార్రెడ్డి, ప్రత్యేక అతిథిగా జె ఎన్ టి యూ ఏ విశ్వవిద్యాలయం జాతీయ సేవ పథకం కోఆర్డినేటర్ డా. శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నార్రెడ్డి మాట్లాడుతూ.. ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సేవా గుణంతో పాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని తెలిపారు. గ్రామ దత్తత, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో యువత పాల్గొనడం ఎంత ముఖ్యమో వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలను సూచించడం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాల లక్ష్యమని చెప్పారు. డా.శారద మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి జాతీయ సేవ పథకం యూనిట్ దత్తతకు తీసుకున్న గ్రామాల్లో 7 రోజుల కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. శిబిరం సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్య సదస్సులు, పర్యావరణ



అవగాహన, నాట్య కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జాతీయ సేవ పథకం యూనిట్ 3 కార్యక్రమ అధికారి డా. మమత మాట్లాడుతూ.. విద్యార్థులు చేపట్టే 7 రోజులు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. గ్రామ సర్వే, స్వచ్ఛత అభియాన్, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు, ప్లాస్టిక్ నిర్మూలన, మెడికల్ క్యాంపు, తదితర సేవా కార్యక్రమాలు రామనేపల్లె గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు. కార్యక్రమంలో జాతీయ సేవ పథకం వాలంటీర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పోరాటాలలో సికిందర్ సేవలు మరువలేనివి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ మాజీ నగర నాయకుడు సికిందర్ ప్రజా పోరాటాలలో అందించిన సేవలు ఎనలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప కొనియాడారు. గురువారం స్థానిక గణేష్ నాయక్ భవన్లో సికిందర్ ఆరవ వర్ధంతి సభను సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప , పార్టీ నాయకులు సికిందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరికం నుండి వచ్చి సిపిఎం పార్టీలో అనేక ఉద్యమాలు చేసిన సికిందర్ మృతి తీరని లోటు అన్నారు. ఆటో కార్మిక సమస్యల పట్ల ,మైనార్టీ వర్గాల సమస్యల పట్ల సికిందర్ ఎప్పుడు ముందే దేవాడని తెలిపారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించడంలో సికిందర్ ముందు బాగానే ఉండి ప్రజలను చైతన్యవంతం చేసేవాడిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్ ,వెంకట నారాయణ, వలీ ,ముసూద్, ఇర్ఫాన్, బుల్లె రాజు, సికిందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే హిందూపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### హిందూపురం జిల్లా సాధన సమితి నాయకులు డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం ను జిల్లా గా ప్రకటించాలని హిందూపురం జిల్లా సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలో ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశం లో హిందూపురం జిల్లా సాధన సమితి నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా న్యాయవాది ఇందాద్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు, గౌరవాధ్యక్షులుగా బాలాజీ మనోహర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు తమ ఉద్యమాన్ని ఆపకుండా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా 40 సంవత్సరాలుగా టిడిపి నాయకుల పట్ల ప్రజలు చూపిన విశ్వాసం గుర్తు చేస్తూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పై తమకు నమ్మకం ఉందని అన్నారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని చేసిన వీడియో దృశ్యాలను కూడా ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. 7 రోజుల లోపు హిందూపురం జిల్లా కేంద్ర ప్రకటించాలని, లేని పక్షంలో ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ పోరాటానికి స్థానిక కూటమి నాయకులకు కూడా సహకరించాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో హిందూపురం జిల్లా సాధన సమితి నాయకులు న్యాయవాది ఇందాద్, శ్రీరాములు, ఉమర్ ఫరూఖ్, కొల్లకుంట నాగరాజు, బాబావలి, కదిరిష్, రవికుమార్, ఊటూరు నాగరాజు,శంకర్, నూరు మహమ్మద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక..

### హర్షం వ్యక్తం చేసిన పిఆర్టీయు జిల్లా శాఖ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పి ఆర్ టి యు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా టీ. చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక కావడం పట్ల పి ఆర్ టి యు అనంతపురం జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 2006లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పిఆర్టీయు సంఘ బాధ్యతలు చేపట్టి ఇప్పటివరకు సంఘంలో వివిధ స్థాయిలో చురుగ్గా పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పిఆర్టీయు నాయకులు రజినీకాంత్ రెడ్డి, శ్రీరాములు, మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రావు, లక్ష్మీనారాయణ, రంగస్వామి, రాజశేఖర్ రెడ్డి, బాబయ్య, రంగధా మారెడ్డి, చిదంబర్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి వందరోజుల ప్రణాళిక.. స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన కలెక్టర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్ సి ఆర్ టి బృందం చే ప్రత్యేకంగా తయారు చేయబడిన వందరోజుల ప్రణాళిక, స్టడీ మెటీరియల్ ను అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కాపీలను లీప్ యాప్ ఉపాధ్యాయుల లాగిన్లలో పొందుపరిచారు. వీటిని సక్రమంగా వినియోగించుకొని పదవ తరగతి విద్యార్థులలో 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, డిసిఇబి సెక్రటరీ గంధమనేని శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎరువుల అమ్మకాలు నిలుపుదల



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారుల తనిఖీలు విస్తృతం అవుతున్నాయి. గుత్తి ఏడిఏ వెంకటరాముడు, అనంతపురం ఏవో ఏవో వెంకట కుమార్ ఆదివారంలో గురువారం నగరంలో పలు ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సుముఖ ఫార్మ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ దుకాణంలో 11.81 టన్నులు ,రూ. 19,75,522 విలువ చేసే డ్రిప్ ఎరువులను ఎరువులను అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

## దొడగట్ట వాల్మీకి విగ్రహా ఏర్పాటుకు మాజీ కన్వీనర్ భాజపా నాయకుడు వన్నూరుస్వామి విరాళం వితరణ

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోనే దొడగట్ట గ్రామంలో నూతనంగా వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు మాజీ మండల కన్వీనర్, భాజపా నాయకుడు ఎం. వన్నూరు స్వామి తమ వంతు సహకారంగా రూ. 15000 విరాళంగా వాల్మీకి పెద్దలకు రామాంజనేయులు, నాగలాపురం నారాయణస్వామి కి నగదు అందించారు.. ఈ సందర్భంగా వాల్మీకి పెద్దలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా, అడిగిన తక్షణమే స్పందించి తమ వంతు సహకారంగా అందించిన భాజపా నాయకుడు వన్నూరుస్వామి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.. వాల్మీకి పెద్దలు జటంగి, సుంకన్నపాల్గొన్నారు..

## " విశాఖ రైల్వేజోన్ ప్రిన్సిపల్ సి ఓ ఎం గా తృప్తిగుప్తా.."

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** విశాఖ కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ రైళ్ళ రాకపోకల నిర్వహణలో ప్రధానపాత్ర పోషించే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ గా తృప్తి గుప్తా ను నియమిస్తూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీ చేసింది. భారతీయ రైల్వేలో కీలకమైన ఐఆర్ టిఎస్ క్యాడర్ కు చెందిన తృప్తిగుప్తా 1992 బ్యాచ్ ద్వారా రైల్వేసర్వీస్ లో ప్రవేశించారు. శిక్షణ అనంతరం 1993 సెప్టెంబర్ 06న రైల్వే సర్వీసులో జాయిన్ అయ్యారు. అనంతరం వివిధ రైల్వే డివిజన్లు,జోన్ లతో పాటు కేంద్ర సర్వీసులలోని మహిళా,శిశు సంక్షేమం అభివృద్ధి శాఖలో డిప్యుటేషన్ లో పనిచేస్తు, ప్రస్తుతం దక్షిణ కోస్తా రైల్వే జోన్ పి సి ఓ ఎం గా నియమితులయ్యారు.

## ఈనెల 27న చలో విజయవాడ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు ఈనెల 20వ తేదీలోపు చెల్లించకపోతే ఈనెల 22న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించి 6400 కోట్లు బకాయి ప్రభుత్వం ఉందని వెంటనే బకాయిల విడుదల చేయాలి అన్నారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాలను పిపిపీల పేరుతో ప్రైవేటీకరించడం పేదల వెన్ను విరిచే నిర్ణయం జీవో నెంబర్ 107 108 లను రద్దు చేయకపోవడం వల్ల వైద్య విద్యకు పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగిలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సాకే హరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ, నగర కార్యవర్గ సభ్యులు సూర్య, చరణ్, జస్వంత్, సాయి కుమార్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

## పూలమాల వేసి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు

**కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మండల కన్వీనర్ కాలువ సన్నన్న**

**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం గలగల గ్రామ పంచాయతీ పై దొడ్డి గ్రామంలో గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అనారోగ్య కారణంగా తెలుగుదేశం పార్టీ తానుభూతిపరుడు బోయ బాలయ్య, కుమారుడు వన్నూరు స్వామి , మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న, బేలోడు సంజీవ, టిడిపి నాయకుల, సభ్యులు, మిత్రుల తో కలిసి బోయ బాలయ్య కుమారుడు బోయ వన్ను స్వామి, భౌతికకాయాలకు పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఆయన మరణ మాకు ఎంతో బాధ కలిగిస్తుందని ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థి స్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కాలువ సన్నన్న మృతుల కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి మనోధైర్యం కల్పించి 6000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని ఆయన తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పై దొడ్డి రాజు మండల టిడిపి లీడర్లు నాయకులు గలగల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## నేడు గ్రీవెన్స్, అభివృద్ధి కార్యక్రమాలు



**చెన్నేకొత్తపల్లి: (మేజర్ న్యూస్)** మండలంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆమె ప్రజా సమస్యలను వింటూ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతమ్మ స్థానిక ప్రజల నుండి వినతులను స్వీకరించి, వారి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తారు. అనంతరం ఆమె పార్టీ కార్యకర్తలతో సమావేశమై మండలంలో పార్టీ బలోపేతంపై చర్చించనున్నారు. గ్రీవెన్స్ అనంతరం, మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాల సమీపంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల ద్వారా మండలంలోని విద్యా సంస్థలు, మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయి. ఈ సందర్భంగా, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# చెత్తకు నిలయం ఆసుపత్రి



### ఎటు చూసినా చెత్తమయం
### శానిటేషన్ వ్యవహారం సందిగ్ధం



**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవహారం పూర్తి సందిగ్ధం గా మారింది. చెత్తకు నిలయంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దర్శనం ఇస్తోందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. సానిటేషన్ కాంట్రాక్టర్ ప్రస్తుతం శానిటేషన్ మీద దృష్టి పెట్టకుండా కేవలం శానిటేషన్ లో వర్కర్లను తీసివేయడం నూతన వర్కర్లను ఎక్కించుకునేందుకు లక్షలకు లక్షలు దోచుకునే వ్యవహారంలో అత్యంత బిజీగా ఉండడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని చెత్తను పూర్తిగా గాలికి వదిలేసి మొత్తం ఆసుపత్రినే చెత్తమయగా మార్చేశారని అనేకమైన ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి ఆసుపత్రిని అత్యంత పరిశుభ్రంగా ఉంచాలన్న వ్యవహారాన్ని పూర్తిగా గాలికి వదిలేసారు. దీంతో ఆసుపత్రి ప్రాంగణంలో అనేకమైన చెత్తతో పేరుకుపోయి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం మొత్తం చెత్త మయంగా మారిపోయింది. దీంతోపాటు ఆసుపత్రి లోని అనేక వార్డులు దుర్వాసన వెదజల్లుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి వ్యవహారం గతంలో ఎన్నడూ చూడలేదని ఆసుపత్రిలో ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో రోగులకు తీవ్ర అవస్థలు తప్పడం లేదంటూ విమర్శిస్తున్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక అధికారి పర్యవేక్షణ ఉన్నప్పటికీ పర్యవేక్షించకపోవడంతో రోజురోజుకు పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది అంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చొరవతో ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచండని కోరుతున్నారు.

## అంబేద్కర్ గౌరవాన్ని తుంచే ఫ్లెక్సీలు బీజేపీ నేతల నిర్లక్ష్యం ప్రజాస్వామ్యానికి దెబ్బ!



**ధర్మవరం రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్:** ధర్మవరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా బీజేపీ నాయకులు కట్టించిన ఫ్లెక్సీలు రాజ్యాంగానికే అవమానం అని బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికార పార్టీనే అవమానకర చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యంపై దాడి అని పేర్కొన్నారు. ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కాన్వాయ్ అదే మార్గంలో వెళ్తూ ఈ అవమానాన్ని చూడకపోవడం బాధ్యతారాహిత్యమని ప్రశ్నించారు. వాజ్పేయి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా వచ్చిన బీజేపీ%–%టీడీపీ%–%జనసేన నేతలు పక్కనే ఉన్న కనకదాసు, గాంధీ, అబ్దుల్ కలాం, అంబేద్కర్ విగ్రహాలకు కనీసం పూలమాలలు కూడా వేయకపోవడం వారి అసలు మనస్తత్వాన్ని బయటపెడుతుందని ఆయన ఆక్షేపించారు. దళిత ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు అదే కాన్వాయ్లో ఉండి కూడా ఈ అవమానంపై ఒక్క మాట మాట్లాడకపోవడం విచారకరం అని తెలిపారు. 69వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సీఎం, మాజీ సీఎంలు నివాళులు అర్పించకపోవడం కూడా దళితుల గౌరవాన్ని పట్టించుకోని రాజకీయాల నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం ముందు ఉన్న ఫ్లెక్సీలను బీజేపీ వెంటనే తొలగించాలి, లేనిపక్షంలో ప్రజలతో కలిసి మేమే తొలగిస్తామని సాకే వినయ్ కుమార్ హెచ్చరిస్తూ రాజ్యాధికారం మనకు రావాలంటే మనమందరం ఒక్కటిగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ వెంకటేష్, ఎనమల నరేష్, కాంగ్రెస్ ధర్మవ రం ఇంచార్జ్ , ప్రజా సంఘాలు విద్యావేత్తలు సామాజికవేత్తలు దీనిపైన పెద్ద ఎత్తున విమర్శలు చేశారు.

## వీధి కుక్కల బెడద ఉన్నవారు పట్టణ సచివాలయలలో తెలియజేయండి

**మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్**




కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, ఎస్సీ కాలనీ లో గురువారం వీధి కుక్కలను పట్టుకొని ప్రత్యేక బృందం వారు వ్యాక్సిన్ లను వేయించడానికి అనంతపురం వెటర్నటీ ఆసుపత్రి కి తరలించారు. కమిషనర్ మాట్లాడుతూ పుర వీధులలో కుక్కల బెడద ను అరికట్టడానికి కృషి చేస్తున్నామని, పట్టిన కుక్కలను అనంతపురం వెటర్నటీ ఆసుపత్రి కి తరలించి వాటికి ఏవిఆర్ వ్యాక్సిన్ లు వేసి సురక్షిత ప్రదేశాలలో వదులుతారని తెలియజేశారు.ఈ ప్రక్రియ ఇంకా మూడు నెలల పాటు జరుగుతుందని,విధులలో కుక్కల బెడద ఉన్నవారు దగ్గరలో ఉన్న వార్డు సచివాలయం లోని వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ లకు తెలియజేయాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. పల్లె వెంకట కృష్ణ కిషోర్, రిటైర్డ్ డిజిపి ఎన్. శంకర్ రెడ్డి, కళాశాల నిర్వహణ ప్రతినిధి కె. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్. వై. సంతోష్ కుమార్ రెడ్డి లు విచ్చేశారు. ముందుగా పల్లె ఉమ చిత్రపటానికి పూలదండ వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో బి. ఎస్సి హార్టికల్చర్ (హానర్స్ ) రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కలసి కళాశాలలో చేరిన మొదటి సంవత్సరము విద్యార్థిని విద్యార్థులను సభా వేదిక మీదకి పిలిచి ఒక పుష్పం ఇచ్చి ఘనంగా ఆహ్వానిచ్చారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ.. హార్టికల్చర్ కోర్స్ కి మంచి డిమాండ్ ఉందని, కావున ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి బాగా కష్టపడి చదివి జాతి రత్నాలు గా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని విద్యార్థులకి తెలియజేశారు. రాష్ట్రములో అగ్రికల్చర్ కంటే హార్టికల్చర్ పంటలే రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. కావున అగ్రికల్చర్ కంటే హార్టికల్చర్ కోర్స్ కి ఎక్కువ డిమాండ్ వుంది. కావున తల్లిదండ్రులు, విద్యార్థుల కి హార్టికల్చర్ గురించి వారు తెలియజేశారు. కావున ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి ఇంటర్మీడియేట్ బై పిసి కోర్స్ పూర్తి చేసిన వారికి కూడా మీరంతా హార్టికల్చర్ కోర్స్ గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరు హార్టికల్చర్ కోర్స్ లో బాగా జ్ఞానం ని సంపాదించుకొని రైతులకు చేదోడు వాదోడు గా వుండి భవిష్యత్తు లో ఒక మంచి శాస్త్రవేత్తలు అయి రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ తల్లిదండ్రులు, ఈ కళాశాల కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు. ఉపన్యాసం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు డాన్సుతో అదరగొడుతూ అందరిని ఉర్రుతలూగించారు. దాదాపుగా ఈ కార్యక్రమాలు తెల్లవారు జామున మూడు గంటల వరకు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమల్లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భూములు కొని అగ్రిమెంట్లు రాసుకున్న రైతులకు పాసుపుస్తకాలు మంజూరు చేస్తాం.



**అగళి మేజర్ న్యూస్:** తేదీ15.06.2024 వరకు అగ్రిమెంట్లు రాసుకొని పట్టా భూములను కొనుగోలు చేసి సాగు అనుభవంలో ఉన్న చిన్న సన్నకారు రైతులకు మీసేవ ద్వారా గాని గ్రామ సచివాలయంలో గాని రైతులు దరఖాస్తు చేసుకుంటే పట్టాదారు పాసుపుస్తకంలు మంజూరు చేస్తామని తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. కావున రైతులు 12న ఇనగలూరు, 15న మధు డి, 16న నరసాంభూది, 17న అగళి, 18న కోడి పల్లి, 19న హెచ్ డి హళ్ళి, 20న పి.బ్యాడిగిర పంచాయతీలలో రెవిన్యూ గ్రామసభలలో పాల్గొని తమ అగ్రిమెంట్లతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 15.6.2024 వ తేదీ వరకు జరిగిన రిజిస్టర్ కానీ భూమి లావాదేవీలను అనగా అగ్రిమెంట్ మీద సాదా బైనామా మీద కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను క్రమబద్ధీకరణ చేయుటకు ప్రభుత్వం అవకాశం కల్పించడమైనదని తాసిల్దార్ సుబ్బారావు తెలిపారు. చిన్న కారు రైతు అనగా రెండున్నర ఎకరాలు తరిభూమి లేదా ఐదు ఎకరంల మెట్ట భూమి కలిగిన వారు, సన్న కారు రైతు అనగా 1.25 ఎకరముల తరి భూమి లేదా రెండున్నర ఎకరాముల మెట్ట భూమి కలిగి ఉండి వారు యొక్క భూమిలో సాగు చేసుకుంటూ రిజిస్టర్ కానీ అగ్రిమెంట్ పత్రముల ద్వారా 15.6.2024 వ తేదీ లోపల భూమిని కొనుగోలు చేసి ఉండాలన్నారు. రైతులు వారి యొక్క డాక్యుమెంట్ల క్రమబద్ధీకరణ కోసం ఫారం 10 సాదా బై నామ దరఖాస్తులను మీసేవ ద్వారా గాని గ్రామ సచివాలయం ద్వారా గాని దరఖాస్తు చేసుకోవడానికి31.12.2027 వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అయినదన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పట్టా భూములకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములకు, పొ రంబోకు, వంకసాగు,తోపు పోరంబోకు, కొండ,గుట్టల భూమికి చెల్లుబాటు కాదన్నారు. కావున రెవెన్యూ అధికారుల ద్వారా జరిగే గ్రామసభలను మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తాసిల్దార్ సుబ్బారావు తెలిపారు.

## మలేరియా నియంత్రణ పై చర్యలు

### వైద్య ఆరోగ్యశాఖఅధికారులు



**కూడేరు మేజర్ న్యూస్:-** కమ్మూరు గ్రామంలో కురుబ లక్ష్మమ్మ కు మలేరియా జ్వరము నిర్ధారణ కావడంతో కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారులు కమ్మూరు గ్రామంలో గురువారం పర్యటించారు. మలేరియా నివారణకు చర్యలు చేపట్టారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మలేరియా జ్వరం నమోదైన ప్రాంతంలో ప్రతి ఇంటిన్ని పర్యవేక్షించి మాస్రక్తపరీక్షలునిర్వహించారు. సుమారు 250 మంది నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగిందని వైద్య అధికారులు తెలిపారు.. ఫీవర్ సర్వే,లార్వాల్ సర్వే చేయించారు.లార్వా ఆపరేషన్, ఇండోర్ స్పేస్ స్ప్రే మరియు మీలాతీయన్ డబ్ల్యూ డి పి ఇండోర్ రెసిడ్యూయల్ స్ప్రేయింగ్ చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్,చిన్నరంగారెడ్డి,సచివాలయ కార్యదర్శి సహకారంతో రేపు సాయంకాలం ఫాగింగ్ నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి, కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకులు రవీంద్ర, మహిళా పర్యవేక్షకురాలు యశోద, సచివాలయం కార్యదర్శి హరినాథ్,హెల్త్ అసిస్టెంట్లు రవీంద్ర, శివప్రసాద్ ఆరోగ్య కార్యదర్శులు లక్ష్మి, వెంకటలక్ష్మి, వసుంధర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం

**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో బొమ్మనహళ్ ఎంపీడీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు సక్రమంగా జరిగేటట్లు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకూడదని జరిగితే శాఖ పరిరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి వాజ్పేయ్

**- ఎమ్మెల్యేలు ఎమ్ఎస్ రాజు, ఆదినారాయణ రెడ్డి. సిందూరారెడ్డి, నాయకులు పరిటాల శ్రీరామ్, మధు, హరీష్**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ఒక ఐడియా జీవితాన్ని మార్చినట్లు అటల్ ఆలోచన దేశానికి దశ దిశగా మార్చేశారని జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొనగా భారతదేశానికి గర్వించదగ్గ వ్యక్తి వాజ్పాయ్ అని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, దేశానికి అంకితభావంతో పనిచేసిన వ్యక్తి వాజ్పేయి అంటూ ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం వాజ్పాయ్ శతదేదోత్సవాలను పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ నందు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు జివిఎం శేఖర్, ఎమ్మెల్యేలు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు వరుణ్, మధుసూదన్ రెడ్డి, హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి నాయకులు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, సందా రాఘవ,మహేష్ చౌదరి, బిజెపి నాయకులు అంగజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

**సంధి, లేదా సమరమే ఆయన ఆయుధం....** మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భారతదేశ గర్వించదగ్గ వ్యక్తి బిహారీ వాజ్పేయి అని ఆయన సిద్ధాంతాలు భావితరాలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిజెపి పార్టీని ఏర్పాటు చేసి దేశానికి బిజెపి ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన సమర్థుడు అన్నారు. వాజ్పాయి రాజకీయ రంగంలోనే కాకుండా మంచి వాగ్దాటి అని దేశభక్తి కలిగిన వ్యక్తి అన్నారు. పాకిస్తాన్ కు బస్సు సౌకర్యం కల్పించిన వ్యక్తిగా పలువురి మన్ననలు పొందారున్నారు. వాజ్పాయి చంద్రబాబు అనుబంధం ఎంతో ఘాడమైనది పవిత్రమైనదన్నారు. సంధి సమరమే ఆయన నినాదం అన్నారు.

**వాజ్పాయ్ ఆలోచన ఎంతో గొప్పది... ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

ఒక ఐడియా జీవితాన్నే మార్చేసినట్లు అటల్ బిహారి వాజ్పేయి ఆలోచన దేశానికి దశ దిశనే మార్చేసిందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇదే జిల్లాలో సూపర్ సిక్స్ కూటమి ప్రభుత్వం నిర్వహించిన అతిపెద్ద సభ అన్నారు. ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అంటేనే భూ కబ్జాలకు దోపిడీలు దౌర్జన్యాలకు కేరాఫ్ గా పిలుస్తున్నారని ఆయన ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయగా పనిచేస్తుందన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతోత్సవాలు ఆంధ్రాలో 25 ప్రాంతాలలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు.

**అంకితభావంతో పనిచేసిన వ్యక్తి వాజ్పాయ్... పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

భారతదేశ కోసం అంకితభావంతో పనిచేసి ఎందరో మన్ననలు పొందిన మహనీయుడు వాజ్పేయి అది పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. భారతదేశాన్ని న్యూక్లియర్ స్టేటస్ గా తీసుకొచ్చారని ఆమె పేర్కొన్నారు. గోవా విముక్తి కోసం ప్రోగ్రాం అను పరీక్షలు నిర్వహించిన వ్యక్తి వాజ్పాయ్ అన్నారు. ఇటువంటి మహనీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దేశానికే గర్వకారణమన్నారు.

**మన రాష్టంతో వాజ్పేయికి ఎనలేని అనుబంధం... పరిటాల శ్రీరామ్**

మన రాష్ట్రానికి వాజ్పేయితో అనుబంధం ఎంతో ఉన్నతమైనదన్నారు. చంద్రబాబు అంటేనే వాజ్పేయికి ఇష్టమైన రాజకీయ నాయకుడు ఉన్నారు. అటువంటి వ్యక్తి విగ్రహాన్ని మన ధర్మారంలో అందులోనూ మొదటగా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కుటిల రాజకీయాలకు దూరంగా వాజ్పేయి దేశ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు హైవేలు చూస్తున్నామంటే ఆయన చలివేనన్నారు. శత్రుదేశం పాకిస్తాన్లో అడుగుపెట్టిన మొదటి ధైర్య శాలి వాజ్పేయి అన్నారు.

**భూ కబ్జాల రాయుడు కేతిరెడ్డి.... హరీశ్ బాబు**

2019 - 24 ధర్మవరం కబ్జాలకు కేరాఫ్ గా మారిందని ఇటువంటి సమయంలో ఈ ప్రాంతానికి తెలియని వ్యక్తిని గెలిపించారన్నారు. అందుకు తగ్గట్టు ఇక్కడ గెలుపొందిన సత్య కుమార్ యాదవ్ నిత్యం ప్రజల కోసం పరితపిస్తూ వారి అభివృద్ధి సంక్షేమం కోసం అవిరల కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలో సిసి రోడ్లు వేయడంతో పాటు తాగునీరు కల్పించామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ మేళా ఏర్పాటుచేసి దాదాపు 2800 వందల మందికి అవకాశాలు కల్పించమన్నారు. పరిటాల శ్రీరామ్, మధుసూదన రెడ్డి సహకారంతో ధర్మవరాన్ని ఇంత అభివృద్ధి పై వైపు నడిపించడానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ పనిచేస్తున్నారన్నారు.

### ప్రతి లే ఔట్ ఎల్ఆర్ఎస్

## అనుమతి పొందేలా చూడాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో వెలసిన లేఅవుట్ దారులు తప్పనిసరిగా ( లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) ఎల్ఆర్ఎస్ అనుమతులు తీసుకోవాలని, పంచాయతీ అభివృద్ధి అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎంపీడీవో దివాకర్ ఆదేశించారు. గురువారం ఆయన తన చాంబర్ లో డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడుతో కలిసి పంచాయతీ అభివృద్ధి అధికారులు (పిడిఓ) లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ద్వారా అనుమతులు పొందితే.. భవిష్యత్తులో లేఅవుట్ దారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. ఈ స్కీంకు వచ్చే ఏడాది మార్చి 30 వరకు గడువు ఉందని, ప్రతి లేఔట్ తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ లో చేర్చేలా కృషి చేసి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధి అధికారులు హిదయతుల్లా, మల్లికార్జున, సర్దార్ వలి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ-2 అఖండమైన విజయం సాధిస్తుంది

**అఖండ-2 సినిమా రిలీజ్ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ నటించిన అఖండ-2 అఖండమైన విజయం సాధిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అఖండ-2 సినిమా రిలీజ్ సందర్భంగా అనంతపురం నగరంలో టిడిపి నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. నగరంలోని ప్రధాన వీధుల మీదుగా జై బాలయ్య అంటూ నినాదాలు చేస్తూ ఆ బైక్ ర్యాలీ సాగింది. గౌరీ థియేటర్ లో శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేను మొదటి నుంచి బాలకృష్ణ అభిమానినని.. ఆయన సినిమా ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో ఒక



పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. అఖండ-2 సినిమా ఈనెల 5వ తేదిన రిలీజ్ కావాల్సి ఉందని.. కొన్ని కారణాల వలన వాయిదా పడిందన్నారు. ఇప్పుడు అన్ని అవాంతరాలను దాటుకుని.. శుక్రవారం రిలీజ్ కానుందన్నారు. అఖండ-1కు మించి అఖండ-2 సినిమా విజయవంతమవుతుందన్నారు. ఈ సినిమాలో బాలయ్య విశ్వరూపం చూస్తారన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక డాకూ మహారాజ్ సినిమా మంచి విజయం సాధించిందని.. ఈ సక్సెస్ మీట్ అనంతపురంలో నిర్వహించారన్నారు. ఇప్పుడు అఖండ-2 సినిమా కూడా గ్రాండ్ సక్సెస్ అవుతుందని..ఈ సినిమా సక్సెస్ మీట్ కూడా అనంతపురంలోనే నిర్వహించాలని బాలక్రిష్ణను కోరుతామన్నారు. అఖండ-2 చిత్రం యూనిట్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# బస్టాండ్ నిండా.. సమస్యల కొండ

బస్టాండులోకి అడుగు పెట్టాలంటే ముక్కులు మూసుకోవాల్సిందే
మల మూత్ర విసర్జన గదులు ఉన్న వృధానే
బస్టాండ్ లోపాల ఫ్లెక్సీలతో కప్పడంతో కనిపించని ప్లాట్ ఫామ్ నెంబర్లు
ఎక్కడపడితే అక్కడ ద్విచక్ర వాహనాలు, ఆటోలు నిలుపదల
బస్టాండ్ లోపల దుకాణాలు అధిక ధరలకు విక్రయిస్తున్న
చర్యలు శూన్యం
ఆదాయం ఉన్నా అభివృద్ధి సున్నానే
బస్టాండ్ ప్రాంగణంలో దొంగతనాలు అధికంగా
జరుగుతున్న కనిపించని రక్షణ



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఆ బస్టాండు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతం. ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు, ఇతర జిల్లాలకు కూడా అనేకమంది ప్రయాణిస్తుంటారు. అలాంటి బస్టాండులో ప్రాయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించి, ఎంతో రక్షణ కల్పించి ఎంతో అభివృద్ధి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎంతో ఆదాయం వస్తున్న అభివృద్ధి గురించి పట్టించుకోకుండా ఉండడంతో అనేకమంది ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తూ అనేక అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే...

**మల మూత్ర విసర్జన గదులకు తాళం :**

బస్టాండ్ ప్రాంగణంలో మల మూత్ర విసర్జన గదులను అధికారులు గతంలో మూడు చోట్ల ఏర్పాటు చేశారు. వాటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచి ప్రయాణికులకు మలమూత్ర ఇబ్బందులు తీర్చాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అవి ఎప్పుడు దుర్వాసనతో వెదజల్లుతున్నాయి. అంతేకాకుండా అందులో ఒక దానికి ఎల్లప్పుడూ తాళం వేసి ఉంటున్నారు. దాంతో తప్పని పరిస్థితుల్లో అనేకమంది ప్రయాణికులు బస్టాండ్ ప్రాంగణంలో ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటుచేసిన మలమూత్ర గదులలోకి డబ్బులు ఇచ్చి వెళుతున్నారు. మరికొందరైతే ఎక్కడపడితే అక్కడ మూత్రం పోస్తున్నారు. దాంతో బస్టాండ్ ప్రాంగణమంతా దుర్వాసన వెదజల్లుతూనే ఉంటుంది. అంతేకాకుండా ప్రాంగణంలో ఉన్నటువంటి సెప్టిక్ ట్యాంక్ నుండి మురికినీరు లీకై బయటకు వస్తూ బస్టాండ్ అంతా వ్యాపించి ఉన్నాయి. ఈ సమస్య గత కొన్ని నెలల నుంచి ఉన్న అధికారుల ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

**ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుదల :**

బస్టాండులో ద్విచక్ర వాహనాలు నిలుపటం కోసం రెండు చోట్ల ద్విచక్ర వాహనాల స్టాండ్ ఉన్న అనేకమంది ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు బస్టాండ్ ప్రాంగణంలో ఎక్కడపడితే అక్కడ పెట్టి వెళ్తున్నారు. ద్విచక్ర వాహనాలు పెట్టినచో పది రూపాయల టోకెన్ తీసుకోవాలని లేనిచో రూ.200 జరిమానా విధిస్తామని అధికారులు ఊరికే బోర్డు పెట్టి వదిలేశారు దానిని ఏ విధంగా పాటించడం లేదు. దాంతో వాహనదారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.

**ప్రయాణికులకు రక్షణ ఏది :**

ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టడంతో నిత్యం అనేకమంది మహిళలు బస్సులలోనే వెళ్తున్నారు. దీనినే అదునుగా భావించిన కొందరు దొంగలు బస్సులు ఎక్కేటప్పుడు, అధిక జనం ఉన్నప్పుడు అనేక దొంగతనాలకు పాల్పడుతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలోనే కొద్ది రోజుల కిందట ఒక మహిళ నుంచి కొన్ని తులాల బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. అంతేకాకుండా అనేక సెల్ ఫోన్లు మాయమైనట్లు కొందరు చెబుతున్నారు. అక్కడ మహిళలకు సెక్యూరిటీని ఏర్పాటు చేసి రక్షణ కల్పించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సెక్యూరిటీ కోసం ఏర్పాటు చేసిన కుర్చీలో ఎప్పుడు ఖాళీగానే కనిపిస్తూ ఉంటాయి.

**పై అధికారులతో మాట్లాడి సమస్యలు లేకుండా చూస్తాం, గంగాధర్, ఆర్టీసీ డిపో మేనేజర్, గుంతకల్ :**

సెప్టిక్ ట్యాంక్ నుంచి మురికి నీరు బయటకు వస్తున్నాయని పై అధికారులకుతెలియజేశాం. వారి నుంచి ఆదేశాలు వస్తే సమస్య పరిష్కరిస్తాం. మా సిబ్బంది రెండు మల మూత్ర విసర్జన గదులను శుభ్రంగా ఉంచుతున్నారు. ఒక దానిలో రిపేరి ఉండటంవల్ల తాళం వేశాం.



